Regd. No. H-634 200718

4 పేజీలు: 7 నయా పైసలు

ఆంధ్రజనత

Andhra Janatha సంపాదకుడు : కె. యస్. సుబ్రహ్మణ్యం Hyderabad.

సంపుటి 5 హైదరాబాద్, ఆదివారం 15-6-1958 సంచిక 328

ప్రత్యేకమైన పెళ్లి చీరలు

బనారస్ – బెనుకొండ – కంచి – లక్నో – ఢిల్లీ నుండి క్రొత్తగా వచ్చాయి

బుల్ చంద్ అండ్ కో

"సిల్క్ ప్యాలస్", ఆబిడ్ రోడ్, హైదరాబాద్

ఫోన్ నెం: 4233

(Khan & Sons)

By APPOINTMENT TO HIS EXCELLENCY
The Governor of Andhra

జి. పుల్లారెడ్డి

నేతి మిఠాయి వ్యాపారం

ఆబిడ్స్ సర్కిల్, స్టేషన్ రోడ్,

హైదరాబాద్-(ఆం. ప్ర)

ఫోన్ : కర్నూలు

దయచేసి ఎల్లప్పుడూ మా మిఠాయిలనే వాడండి

జర్నలిస్టులకు వేతనాలు నిర్ణయించటానికి ఆర్డినెన్సు జారీ

పత్రికల స్తోమతునుబట్టి వేజ్ బోర్డు నిర్ణయాల పునః పరిశీలనకు కమిటీ ఏర్పాటు

—(*)—

సుప్రీమ్ కోర్టు తీర్పు దృష్ట్యా కేంద్రప్రభుత్వం చర్యలు

న్యూఢిల్లీ, జూన్ 14

వర్కింగ్ జర్నలిస్టులకు వేతనాలను నిర్ణయించటానికి గాను కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఇవ్వటానికి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేడు ఒక ఆర్డినెన్సును ప్రకటించారు.

ఈ ఆర్డినెన్సును పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టుల వేతనాలసంఘం నిర్ణయించిన వేతనాలను చెల్లించటానికి పత్రికలకు స్తోమతు ఉన్నదీ లేదీ పరిశీలించటానికి నలుగురు అధికారులతో ఒక కమిటీని నియమించినది. న్యాయమంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ కె. వి. భండార్కర్ అధ్యక్షుడుగా ఏర్పడిన ఈ కమిటీలో ఏ. జి. సుబ్బరాయ అధికారులు, ఇద్దరు ఎకౌంటెంట్ జనరల్ ఉన్నారు.

పత్రికల ఆర్థిక స్తోమతును దృష్టిలో పెట్టుకొనలేకపోవటం కారణంపై సుప్రీంకోర్టు వర్కింగ్ జర్నలిస్టుల వేతనాల సంఘం నిర్ణయాలు చెల్లనివని తీర్పునిచ్చిన విషయం పాఠకులకు విదితమే.

ప్రభుత్వం నియమించిన కమిటీ పత్రికల స్తోమతుకుసంబంధించి వివిధ వర్గాల అభిప్రాయాలను పరిశీలించి, అవసరమని భావించిన పక్షంలో, లోగడ వేతనాల సంఘం నిర్ణయించిన వేతనాలలో మార్పులు, చేర్పులు సూచిస్తుంది. ఆతర్వాత కమిటీ సిఫార్సుల నాధారం చేసుకొని కేంద్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టులకు వేతనాలు నిర్ణయిస్తుంది.

కమిటీ మొట్టమొదట వర్కింగ్ జర్నలిస్టుల వేతనాల సంఘం నిర్ణయాలకు, ఆర్డినెన్సు ప్రకారం నిర్ణయించబోయే వేతనాలకు సంబంధించి వారి వారి అభిప్రాయాలను పంపుకోవలసిందిగా ప్రతికల యజమానులకు, వర్కింగ్ జర్నలిస్టులకు, తదితరులకు నోటీసులు జారీచేస్తుంది. సమాధానాలు 30 రోజులలోగా పంపుకోవాలి.

రాష్ట్రపతి ఆర్డినెన్స్ ప్రకారం, కమిటీ సిఫార్సులననుసరించి వర్కింగ్ జర్నలిస్టులకు వేతనాలను నిర్ణయిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వు జారీచేస్తుంది. ఈ ఉత్తర్వుకు ఇటు యజమానులు, అటు వర్కింగ్ జర్నలిస్టులు కట్టుబడి ఉండాలి.

ప్రభుత్వం నియమించిన కమిటీకు ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ అధికారాలన్నీ ఉంటాయి.

కమిటీ చేయనున్న సిఫార్సులలో మార్పులు చేయటానికి కేంద్ర ప్రభుత్వానికి ఆర్డినెన్సు ప్రకారం అధికారముంటుంది అయితే, ఈ మార్పులుచేసే ముందు ప్రభుత్వం తత్సంబంధమైన వారందరికీ అభ్యంతరాలేమైనా ఉంటే తెలుపుకోవలసిందిగా నోటీసులు జారీ చేస్తుంది. లేదా కమిటీ సిఫార్సులలో కొన్నిటిని తిరిగి పరిశీలించ వలసిందిగా కమిటీని కోరవచ్చును. ఇలా జరిగితే, కమిటీ చేసిన తుది సిఫార్సుల నాధారం చేసుకొని ప్రభుత్వ వేతనాలను నిర్ణయిస్తుంది.

కేంద్ర మంత్రి మండలి పైఆర్డినెన్సును గత మంగళవారంనాడు ఆమోదించినది. ఆతర్వాత రాష్ట్రపతి ఆమోదం నిమిత్తం ఆర్డినెన్సును ప్రత్యేక దూత ద్వారా పాండిచేరికు పంపించారు.

వేతనాలను నిర్ణయించే ప్రభుత్వం జారీచేసే ఉత్తర్వు ఇది ప్రచురించబడిన తేదీ నుండి గాని, లేదా ప్రభుత్వం నిర్దేశించే తేదీ నుండిగాని (రుందు ఏదీ అయినా కావచ్చు వెనుకతేదీ అయినా కావచ్చు) అమలులోనికి వస్తుంది.

మరో మూడేళ్ల తర్వాత మరొక వేతనాల సంఘాన్ని నియమించటానికి కూడా ఆర్డినెన్సు ప్రభుత్వానికి అధికారం ఇస్తున్నది.

అధ్యక్షుడు శ్రీ భండార్కర్ గాక కమిటీలోని ఇతర సభ్యుల పేర్లు ఇవి: కార్మిక, ఉద్యోగమంత్రిత్వశాఖకాయిన్ట్ సెక్రటరీ శ్రీ కె. ఎస్. సుబ్రహ్మణ్యం; హోంశాఖ జాయింట్ సెక్రటరీ శ్రీ ఆర్. వి దత్; ప్రిన్సిపల్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ శ్రీ టి. ఆర్. వి భారి; భారత్ ఎకౌంటెంట్స్ ఇనిస్టిట్యూట్ అధ్యక్షుడు శ్రీ వైద్యనాథ అయ్యర్.

కమిటీ ప్రథమ సమావేశం వచ్చే సోమవారంనాడు జరుగుతుంది.

ఇండియా, రష్యాల మధ్య పోస్టల్ పార్సెల్స్

నేరుగా పంపటానికి ఏర్పాట్లు

న్యూఢిల్లీ, జూన్ 14

ఇండియా, రష్యాల మధ్య నేరుగా పోస్టల్ పార్సెల్స్ పంపబడటానికి వీలుగా అవసరమైన ఏర్పాట్లన్నీ జరిగినట్టు తంతి, తపాలాశాఖ డైరెక్టర్ జనరల్ నేడు ఒక ప్రకటనలో వెల్లడించారు

సోవియట్ యూనియన్‌కు పంపవలసిన పోస్టల్ పార్సెల్స్‌నిటినీ ఇంతకు ముందు బ్రిటన్ మీదుగా పంపటం జరిగేది, కాని 1957 అక్టోబర్ నుండి వాటిని యుగోస్లావియా మీదుగా పంపుతున్నారు

కొత్త ఏర్పాట్ల ప్రకారం ఇక నుండి అదిపోయి ఉభయ దేశాల మధ్య పోస్టల్ పార్సెల్స్ మరొక దేశం నుంచి కాకుండా నేరుగానే ప్రత్యక్షంగా కొత్త ఏర్పాట్లు తాత్కాలికమైనవి మాత్రమే 1959 ఎప్రిల్ వరకు అవి అమలులో ఉంటాయట. తర్వాత గత ఏడాది ఒట్టావాలో జరిగిన అంతర్జాతీయ పోస్టల్ ఏర్పాట్లు అమలులోకి వచ్చి వాటిప్రకారం పోస్టల్ పార్సెల్ పంపబడతాయని ఆ ప్రకటనలో వివరించబడినది

సమ్మె నిర్ణయానికి తిరుగులేదు

రేవుకార్మికుల ఫెడరేషన్ నాయకుల ప్రకటన

బొంబాయి, జూన్ 14

రేవు కార్మికులు తమ సమ్మె సంకల్పాన్ని విరమించుకోవలసిన కొత్త పరిణామాలేవీ సంభవించలేదని, అనుకొన్నప్రకారం రేవు అర్ధరాత్రి సమ్మె ప్రారంభమౌతుందని అఖిల భారత రేవు కార్మికుల ఫెడరేషన్ నాయకులు నేడు ప్రకటించారు.

దేశంలో మొట్టమొదటిసారిగా బొంబాయి, కలకత్తా, మద్రాసు, కొచ్చిన్, విశాఖపట్టణం రేవుల లో జరుగుతున్న ఈ అఖిల భారత రేవు కార్మికుల సమ్మెలో 1,25,100 మంది కార్మికులు పాల్గొంటున్నారు.

నౌకాదళాలచే పని చేయించటానికి సంకల్పం

విశాఖపట్నం, జూన్ 14

రేవుకార్మికుల సమ్మె కారణంగా రేవుల నుండి సరుకు రవాణాలు స్థంభించబడినట్టి ముఖ్య అత్యవసరమైన సరుకులను బయటకు పంపటానికి నౌకాదళాల వారిచే వాటిని వ్యత్యాసం జేయటానికి ఇక్కడి రేవు అధికారులు సంకల్పించుకొన్నారు.

నగరానికి రాష్ట్రపతి రాక

జూన్ 21వ తేదీన

హైదరాబాద్, జూన్ 14

ఆంధ్రప్రదేశ్‌లో మూడు వారాలు గడపటానికిగాను రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ జూన్ 21వ తేదీన హైదరాబాద్ వస్తున్నారు. జూలై 17వరకు ఆయన ఇక్కడ ఉంటారు, విడిది బొలారంలోని రాష్ట్రపతి భవనంలో.

రైల్వేవ్యాగన్‌లలో దొంగతనాలు సాగిస్తున్న ముఠ

నాసిక్‌లో నలుగురు అరెస్టు

నాసిక్, జూన్ 14

కల్యాణ్-కాసరా స్టేషన్‌లమధ్య ఇటీవల కొద్దిరోజులుగా రైల్వేవ్యాగన్‌లలో జరుగుతున్న దొంగతనాలకు సంబంధించి ఒక నాసిక్ వ్యాపారస్తుతోసహా నలుగురు వ్యక్తులను పోలీసులు నేడుఇక్కడ అరెస్టుచేశారు

ఇటీవల కాణాపోలీసులు అరెస్టు చేసిన దొంగలలో ఒకరుఇచ్చిన సమాచారాన్ని ఆధారంచేసుకొని ఈ దొంగతనాలకు కారకులైన ముఠాను పోలీసులు నేడుపట్టుకొన్నారు.

ఎగువసభ ఎన్నికలు:

స్వతంత్ర అభ్యర్థులుగా కాంగ్రెస్‌వాదుల పోటీ

ఎరమింపజేయటానికి ఢిల్లీనుంచి శ్రీ దేవకీనందన్ నారాయణ్ రాక

హైదరాబాద్, జూన్ 14

ఎగువసభ ఎన్నికలలో స్థానిక సంస్థల నియోజక వర్గాల నుంచి స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలుచేసిన కాంగ్రెస్ వాదులు పోటీనుంచి తప్పుకొనేటట్లు ప్రయత్నించటానికిగాను కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ఢేబర్ ఆదేశంపై మహారాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు పార్లమెంట్ సభ్యుడు అయిన శ్రీ దేవకీనందన్ నారాయణ్ నేడిక్కడకు వచ్చారు.

తనకు అందిన సమాచారాన్నిబట్టి మొత్తం ఆరుగురు కాంగ్రెస్ వాదులు- ఆంధ్రనుంచి నలుగురు, తెలంగాణా నుంచి ఇద్దరు-స్థానికసంస్థల నియోజక వర్గాలనుంచి కాంగ్రెస్ అభ్యర్థులకు వ్యతిరేకంగా పోటీచేస్తున్నారని శ్రీ దేవకీనందన్ నారాయణ్ ప్రతిభా విలేఖరులతో మాట్లాడుతూఅన్నారు, ఈ కాంగ్రెస్ వాదులకు ఏదోఒక గుర్తు మద్దతుతప్పట్టుకుని ఆరోపణలుచేయబడినవని అయనఅన్నారు.

గడచిన మార్చిలో రాజ్యసభ ఎన్నికలలో జరిగిన తతంగం ఈసారి జరగకుండా చూడటమే తనను ఇక్కడకు పంపటంలో శ్రీ ఢేబర్ ముఖ్యోద్దేశమని శ్రీ నారాయణ్ అన్నారు

(పార్టీ ఆదేశాలకు విరుద్ధంగా కొంతమంది శాసనసభ్యులు ఓటుచేసిన కారణంగా గత పర్యాయం జరిగిన రాజ్యసభ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులలో ఒకరును ఓడిపోయిన సంగతి పాఠకులకు విదితమే)

స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలుచేసిన అభ్యర్థులకు నోటీసుల్లో విరమించుకోవలసిందిగా శ్రీ నారాయణ్ విజ్ఞప్తి చేశారు వారు విజ్ఞప్తిని ప్రదర్శించి, అధికార అభ్యర్థులతో పోటీ చేయకుండా తప్పుకొంటారని అయన ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

కాంగ్రెస్ అధ్యక్షుని ఆదేశాలకు కాదనకుండా స్వీకరించిన కార్యక్రమాన్ని అమలుపరిచటానికి గాను తనను ఆరు రోజులపాటు ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలోని నియోజకవర్గాలలో పర్యటించి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులను

(మిగతా 4వ పేజీలో)

రెండుమినహా నామినేషన్ పత్రాలు అన్నీ ఆమోదం

హైదరాబాద్, జూన్ 14

అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎగువ సభకు ఎన్నుకోవలసిన 81 స్థానాలకు పోటీ చేస్తున్న 71 మంది నామినేషన్ పత్రాలలో రెండు తప్పించి తక్కినవాటిని రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ టి. వి. చౌదరి నేడు ఆమోదించారు.

ఓటర్ల జాబితాలో తనపేరు ఉన్నట్టు సర్టిఫికేట్ తీసుకురాలేదన్న కారణంపై స్వతంత్ర అభ్యర్థి శ్రీ ఇ. వాడవల్లి నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ ఆఫీసర్ తోసిపుచ్చారు

శ్రీ నరసింహమూర్తి నామినేషన్ పత్రం నిర్ణయం సోమవారం వరకు వాయిదా వేయబడినది. అయన వయస్సు విషయంలో ఒక అభ్యంతరం రాగా, తన వయస్సును నిరూపించటానికి సోమవారం వరకు వ్యవధి ఇవ్వవలసిందిగా అయన కోరాడు. రిటర్నింగ్ ఆఫీసర్ అందుకు అంగీకరించారు

ఆంధ్ర పితామహ శ్రీ మాడపాటి హనుమంతరావు పంతులుగారి నామినేషన్ పత్రానికూడా ఒక అభ్యంతరం లేవదీయబడినది. పద్మ విభూషణ్‌గా అయనకు కేంద్ర ప్రభుత్వంనుంచి నెలకు 150 రూపాయలు లభిస్తున్నందుకు అయన పోటీకి అనర్హుడనే ఈ అభ్యంతరం. తన కట్టి గౌరవ వేతనం తీసి లభించటం లేదని శ్రీ మాడపాటి రెట్నినమీదట రిటర్నింగ్ ఆఫీసర్ అభ్యంతరాన్ని తోసిపుచ్చి, శ్రీ మాడపాటి నామినేషన్ పత్రాన్ని ఆమోదించారు.

20 లక్షల ఖర్చుతో ప్రభుత్వ ముద్రణాలయం

పాఠ్యగ్రంథాల ప్రచురణకు

హైదరాబాద్, జూన్ 14

ఆంధ్రప్రదేశ్‌లో అతి త్వరితగతిని విద్యావ్యాప్తి జరుగుతున్నదని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు నేడక్కడ విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

రాష్ట్రంలో ప్రస్తుతం విద్యాలయాలు పుష్కలంగా ఉన్నాయనీ విద్యాలయాలకు సంబంధించి రాష్ట్రంలో ఏ మూలనుండికూడా తనకు ఫిర్యాదులు చేరలేదని ఆయన అన్నారు. పిల్లల శాతంలో విద్యావ్యాప్తిజరగటానికి ప్రతిచోట ఏర్పాట్లు చేయబడినవని ఆయన అన్నారు.

ఒకటి, రెండు, మూడు నాలుగు తరగతుల పాఠ్యగ్రంథాలు 1959-60 సంవత్సరంలో జాతీయం చేయబడగలవని మంత్రిగారు వెల్లడించారు.

గ్రామీణ ప్రాంతాలలో మరికొన్ని విద్యాలయాలు స్థాపించటానికి జరిగే ప్రయత్నాలను తాము సమర్థిస్తామన్నారు.

ఎయిడెడ్ పాఠశాల పాఠశాలలో మేనేజ్‌మెంట్ సరిగాలేని వాటిని మాత్రమే ప్రభుత్వం తన పరంచేసుకొంటుందనీ, ఒక విద్యాలయాన్ని ఒక ప్రైవేట్ సంస్థగాని, వ్యక్తిగాని మిషనరీలు సమర్థవంతంగా నిర్వహిస్తే ప్రభుత్వం అట్టి విద్యాలయాల జోలికి రాదనీ ఆయన అన్నారు. వాస్తవ దృష్టాంతాలు అలాంటి సంస్థలను ప్రోత్సహించటమే ప్రభుత్వ విధానమని కూడా ఆయన అన్నారు.

రాష్ట్రమంతటా ముందు ముందు తరగతులన్నింటికీ, ఒకే పరీక్షలు, ఒకే హైస్కూల్ ఎస్. ఎస్. సి బోర్డు, ఒకే సిలబస్ ఏర్పాటు చేయటానికి వీలుగా పరిభాషా పదజాలం మార్చబడినదని ఆయన అన్నారు. ప్రశ్నకు సమాధాన మిచ్చారు

పాఠ్యగ్రంథాల జాతీయకరణ

పాఠ్యగ్రంథాల జాతీయకరణ విషయం ప్రస్తావించినప్పుడు గడచిన పాఠ్యగ్రంథాలు మాత్రమే ప్రమాణత జాతీయం చేయబడినవనీ, ఇప్పటి పాఠ్యగ్రంథాలు లేక నార్థడాన ముందు అనుకొన్నట్టు మూడుసంవత్సరాలలో అన్ని పాఠ్యగ్రంథాల ప్రచురణ జరగాలన్న పయత్నం సానుకూలం కాలేదని అయన అన్నారు వచ్చే సంవత్సరాని వ్యాపారసంబంధమైన ముద్రణాలయ ద్వారాని 20 లక్షలఖర్చుతో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదనీ, ఇందుకుగాను ఇప్పటికి 8 లక్షల రూపాయలు ఖర్చయినవనీ పాఠ్యగ్రంథాలన్నీ అందులో ముద్రించబడగలవనీ, ముద్రణాలయం దాని పరికరాలు వాతావరణ కార్పొరేషన్‌గా మార్చబడగలవనీ, అయన ఈ సందర్భంలో వెల్లడించారు, విదేశాలనుంచి ముద్రణాయంత్రాలను తెప్పించుకొనలేకపోయినా, కలెక్షన్లోట్లు అమ్ముచేయబడే మింట్ నుండి ఒక యంత్రాన్ని సంపాదించగలిగామని ఆయన అన్నారు మింట్‌లోని మూడు యంత్రాలు చెడిపోవటంవల్ల అవి వాడుకలోలేవనీ స్పేర్ భాగాలను జర్మనీనుండి తెప్పించి ఈ యంత్రాలను తిరిగి ఉపయోగిస్తామనీ అయన వెల్లడించారు,

ఈ ఏర్పాట్లన్నీ పూర్తయిన తరువాత ప్రభుత్వం లక్షల సంఖ్యలో పుస్తకాలను అచ్చు వేయించగలదనీ, పాఠ్యగ్రంథాలన్నింటినీ జాతీయం చేయాలన్న పథకం అప్పుడు అమలు జరపబడగలదనీ ఆయన అన్నారు,

పుస్తకాలు స్టేషనరీ సామాగ్రి అమ్ముటానికి విద్యాలయాలలో వచ్చే సంవత్సరంనుండి సహకార సంస్థలు నెలకొల్పబడగలవని అయన వెల్లడించారు.

క్రీడలకు ప్రభుత్వ ప్రోత్సాహం

విద్యాలయాలలో క్రీడలు ఎక్కువగా ప్రోత్సహించబడటం లేదన్న అంశాన్ని అయన దృష్టికి తీసుకొనిరాగా, మంత్రి కదిని నిజం కాదన్నారు. క్రీడలను ప్రోత్సహించటానికి ప్రభుత్వం సర్వవిధాలా ప్రయత్నిస్తుందని ఆయన అన్నారు, ప్రభుత్వం పెద్ద మొత్తాలలో పుష్కలంగా క్రీడలకుగాను ధన సహాయం చేయలేక పోయినా, తన దేశపు పల్లె క్రీడాకలాపాలు దెబ్బతినకుండా ప్రభుత్వం జాగ్రత్త పడుతున్నదని శ్రీ పట్టాభి రామారావు అన్నారు క్రికెట్ టెస్టుమ్యాచ్ అనోసిడేయన్లతోసహా రాష్ట్రంలోని అన్ని క్రీడా సంఘాలకు ధన సహాయం చేయటమే తున్నదని ఆయన అన్నారు

బీరుట్‌లో ప్రభుత్వ భవనాలకు నిప్పు

అనేక చోట్ల వీధి పోరాటాలు

బీరుట్, జూన్ 14

లెబనాన్ రాజధాని బీరుట్‌లో ఈ రోజున అధ్యక్షుని భవనానికి సమీపంగా పెద్దపెట్టున వీధి పోరాటాలు చెలరేగినవి

అనేక ప్రభుత్వ భవనాలకు నిప్పుపెట్టబడినట్టు కూడా వార్తలు వినవస్తున్నవి.

పోరాటానికి సంబంధించి అధికారిక మైన వర్తమానం ఏదీ ఇంతవరకు అందలేదు కాకపోతే బీరుట్‌లోబాస్టా ప్రాంతం వద్ద ఏర్పరిచిన పోలీసు వలయాన్ని తిరుగుబాటుదార్లు ఛేదించటానికి ప్రయత్నించినట్టు, అనందర్భంగా వారికీ, ప్రభుత్వదళాలకీ మధ్య ప్రత్యక్ష సమరం ప్రారంభమైనట్టు నట్టుకు తెలుస్తున్నది.

ప్రజలు గుంపులు గుంపులుగా పైద్దే, ప్రాంతంనుంచతప్పించుకు పోవటానికి ప్రయత్నిస్తున్నారు. తత్కాలంగా జన సమ్మర్దం ఎక్కువైపోయి నగరం మధ్య భాగంలో రాకపోకలకు బాగా దెబ్బ చిక్కు ఏర్పడినది. కదలటానికి వీలులేక అనేక వాహనాలు వరుసగా పెద్ద తోరణంలాగ నిలిచిపోయాయి బీరుట్ మధ్య భాగంలోను, ఆగ్నేయ ప్రాంతంలోను ఈ రోజు ఉదయంనుండి వీధి పోరాటాలు ప్రారంభమైనాయి మధ్యాహ్నం వరకు పరిస్థితి యథా ప్రకారంగానే ఉన్నది.

తిరుగుబాటుదార్ల కార్యక్రమాలకు సంబంధించి బీరుట్‌లో ప్రస్తుతం అనేక పుకార్లు వ్యాపించిఉన్నాయి. నమ్మకపరిశీలకదళం సభ్యులు వారిని కలుసుకోవటానికి వీలులేకుండా తిరుగుబాటుదార్లు బీరుట్‌లోని సెంట్రల్ జైళ్ళపై దాడిజరిపి వాటిలోని సిరియన్ ఖైదీలందర్నీ విడిపించినట్టు ప్రజలు చెప్పుకొంటున్నారు

విజయవాడ, జూన్ 14

విజయవాడ జైలులో జూన్ 10 వ తేదీనుంచి నిరాహారదీక్ష సాగిస్తున్న పెద్దిరెడ్డి అనేఖైదీ నిన్నరాత్రి తన దీక్షను విరమించాడు.

సమస్త చేనేత, మిల్లు వస్త్రములకు ప్రసిద్ధ కేంద్రం

విజైసేల్స్ ఎంపోరియం

కపూర్ చంద్ బిల్డింగ్, సుల్తాన్ బజార్, హైదరాబాదు,

(A. A) ఫోన్ : 5427.

వసంతకుసుమాకరం

అతిమూత్రము, మధుమేహము (DIABETES) మొదలగు వ్యాధులను పోగొట్టి బలము నిచ్చును.

వేంకటేశ్వర ఆయుర్వేదనిలయం

దంపలూరు బలమూరు రోడ్ మహబూబ్ నగర్ జిల్లా

హైదరాబాద్ బ్రాంచ్: 712, సెంట్రల్ బ్యాంకు బిల్డింగ్, టూపీ బజార్

కాశీ విశ్వవిద్యాలయం:

ఆందోళన కరంగా ఉన్న పరిస్థితులను చక్కదిద్దటానికి రాష్ట్రపతి ఆర్డినెన్స్

న్యూఢిల్లీ, జూన్ 14

బెనారస్ విశ్వవిద్యాలయంలో ప్రస్తుతం "కాండవిస్తున్న ఆందోళనకర పరిస్థితులను, యూనివర్సిటీ అధికారవర్గంలో పై అంతస్తుకు చెందిన ముఠాలవారు సాగిస్తున్న అవాంఛనీయ కార్యకలాపాలు' రూపుమాపి విద్యాలయం తిరిగి తన ఉన్నత సాంప్రదాయాలకు అనుగుణ్యంగా నడుచుకొనేటట్టు చేయటానికిగాను భారతాధ్యక్షుడు నేడు ఒక ఆర్డినెన్సు జారీ చేశారు.

రాష్ట్రపతి జారీచేసిన ఈ ఆర్డినెన్స్ బెనారస్ హిందూ యూనివర్సిటీ చట్టాన్ని సవరించి, యూనివర్సిటీ కోర్టును ఒక సలహాసంఘంగా ఎన్నికలు లేకుండా వ్యవస్థీకరించ చేయటానికి అవకాశం ఇస్తున్నది

ఆర్డినెన్స్ ప్రకారం యూనివర్సిటీ ఎక్స్‌క్యూటివ్ కౌన్సిల్‌లో ఇప్పుడు ఏడుగురు చే నామినేట్ చేయబడిన వ్యక్తులు ఉంటారు. యూనివర్సిటీ పరిపాలన, విద్యావిషయానికి సంబంధించిన వ్యవహారాలన్నిటినీ వారే నిర్వహిస్తారు.

యూనివర్సిటీ ప్రస్తుత స్థితిగతులపై లోగడ కేంద్ర ప్రభుత్వం నియమించిన కమిటీసమర్పించినరిపోర్టుమనురస్కరించుకొని రాష్ట్రపతి నేడు ఈ ఆర్డినెన్సును జారీ చేయటం జరిగినది. (ప్రధాన యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ లక్ష్మణస్వామి మొదలియార్ ఆ కమిటీ అధ్యక్షులుగా పనిచేశారు.

"యునివర్సిటీలోని ప్రస్తుత పరిస్థితులు చాలా ఆందోళనకరంగా ఉన్నాయనీ" కమిటీ తన రిపోర్టులో పేర్కొన్నదనీ, రిపోర్టులో వెల్లడించబడిన విషయాలు ప్రభుత్వానికి ఎంతో ఆందోళన కలిగించాయనీ కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ నేడు వెలువరించిన ఒక పత్రికా ప్రకటనలో పేర్కొనినది. దేశంలోని వాటిలో పెద్ద యూనివర్సిటీలలో కాశీ యూనివర్సిటీ ఒకటి. కేంద్ర చట్టాలను పురస్కరించుకొని ఇది నెలకొల్పబడినది. విద్యార్థుల సంఖ్య మొత్తం 10 వేలు

పోలీసుబళ మొంటి వెంటనే సమాచార స్థలానికి పంపబడినది. పరిస్థితి విషమించటం గమనించి పోలీసులు లాఠీలు ప్రయోగించారు.

ఆటోమొబైల్ ఫ్యాక్టరీ కార్మికులపై పోలీసుల కాల్పులు

బొంబాయి, జూన్ 14

కుర్లాలోని ప్రైవేట్ ఆటోమొబైల్స్ ఫ్యాక్టరీవద్ద వాగ్దు ఆదివారం దాడిచేసిన సమ్మెదార్లను చెదరగొట్టటానికి పోలీసులు తుపాకులు పేల్చగా ఒకడు గాయపడ్డాడు

స్వరక్షణార్థం పోలీసులు 9 తూటాలు పేల్చారు, సమ్మెదారులు పోలీసులపై దాడి సాగించాలన్న నిశ్చయంతో వారిపై రాళ్ళు, వాడకం సీసాలు విసిరారు; పోలీసు వానుకు సమ్మెదారులు నిప్పు ముట్టించటం కూడా జరిగినది. అల్లరి ప్రారంభమైన వెంటనే పోలీసులు తుపాకులు ప్రయోగించారు.

మజ్దూర్ యూనియన్ నాయకులు ప్రకటించారు. కాని, మునిసిపల్ కమిషనర్ మాత్రం కార్మికులలోమూడింట రెండువంతుల మంది మాత్రమే సమ్మెలో పాల్గొన్నారని అన్నారు

బొంబాయిలో మునిసిపల్ సమ్మె

కార్మికులపై లాఠీల ప్రయోగం

బొంబాయి జూన్ 14

సమ్మె సాగిస్తున్న బొంబాయి మునిసిపల్ కార్మికులలో కొందరు కార్పొరేషన్ భవనం ముందు వారి సులపైనా, కార్పొరేషన్ భవనంపైనా రాళ్లు రువ్వటం ప్రారంభించారు వారిపై పోలీసులు లాఠీలను ప్రయోగించారు

వాటర్ వర్క్స్ ప్రధాన నీటి సరఫరా కార్యాలయంలో పనిచేస్తున్న 90 వేల మునిసిపల్ కార్మికులు సమ్మె నేటి ఉదయం నుండి ప్రారంభమైనది, సోషలిస్టుల నాయకత్వంక్రింద ఉన్న మునిసిపల్ మజ్దూర్ యూనియన్ ఆదేశం ప్రకారం ఈ సమ్మె జరుగుతున్నది.

90 వేల మునిసిపల్ కార్మికులలో ఒక్కరూ కూడా పనికి వెళ్లలేదని మజ్దూర్ యూనియన్ నాయకులు ప్రకటించారు. కాని, మునిసిపల్ కమిషనర్ మాత్రం కార్మికులలోమూడింట రెండువంతుల మంది మాత్రమే సమ్మెలో పాల్గొన్నారని అన్నారు

కార్మికులకు ప్రభుత్వ ప్రోత్సాహం

విద్యాలయాలలో క్రీడలు ఎక్కువగా ప్రోత్సహించబడటం లేదన్న అంశాన్ని అయన దృష్టికి తీసుకొనిరాగా, మంత్రి కదిని నిజం కాదన్నారు. క్రీడలను ప్రోత్సహించటానికి ప్రభుత్వం సర్వవిధాలా ప్రయత్నిస్తుందని ఆయన అన్నారు, ప్రభుత్వం పెద్ద మొత్తాలలో పుష్కలంగా క్రీడలకుగాను ధన సహాయం చేయలేక పోయినా, తన దేశపు

విళంబినామ సంవత్సరం
ఆదివారం, జూన్ 15, 1958
జ్యేష్ఠ బహుళ త్రయోదశి
త్రయోదశి సా॥ 11-21
కృత్తిక రా॥ 6-42
సర్వత్రం ఉ॥ 5-44 మొ॥ 5-28 వ

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబర్లు:
వేతనాల వర్గం 4808
టెలిటైప్ మెంట్ 4950

ఆదివారం, జూన్ 15, 1958

ముదావహం

వర్కింగ్ జర్నలిస్టులకు వేతనాలను నిర్ణయించటానికి గాను కేంద్ర ప్రభుత్వం ఒక ఆర్డినెన్సును జారీ చేయటం ముదావహం.

వివిధ పత్రికలలో పని చేస్తున్న వివిధ తరగతుల వర్కింగ్ జర్నలిస్టులకు వేతనాలను నిర్ణయించటానికి లోగడ కేంద్ర ప్రభుత్వం ఒక వేతనాల బోర్డును నియమించినది. ఈ వేతనాల బోర్డు నిర్ణయించిన వేతనాలు చెల్లవని సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వటం వల్లను, ఈ సమస్యను సామరస్య పూర్వకంగా పరిష్కరించటానికి కేంద్ర ప్రభుత్వం తరఫున జరిగిన త్రైపాక్షిక చర్చలు ఫలప్రదం కానందు వల్లను, ప్రభుత్వం ఆర్డినెన్సును జారీ చేయటం తప్పనిసరి అయినది.

పత్రికల స్థోమతనుదృష్టిలో ఉంచుకొన లేనన్న కారణం పై సుప్రీం కోర్టు వేతనాల బోర్డు నిర్ణయాలను కొట్టివేసినది. ఈ తీర్పు వర్కింగ్ జర్నలిస్టులకు తీవ్ర ఆశాభంగం కలిగించినది. కొన్నికొన్ని చోట్ల వారి పరిస్థితి మరింత అధ్వాన్నంగా పరిణమించినది. ప్రతికలలో వాతావరణం చెడిపోయినది. యజమానులకు, ఉద్యోగులకు మధ్య సంబంధాలు కూడా విద్వేష పూరితమైనవి. అందు చేత, పత్రికల భావి అభివృద్ధి దృష్ట్యా, వేతనాల సమస్యను పరిష్కరించటం అత్యవసరమని స్పష్టమైనది. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించటమేగాక, అతిత్వరగా ఈ సమస్య పరిష్కరింపబడడానికి వీలైన చర్యలను తీసుకొంటున్నందుకు ఇటు వర్కింగ్ జర్నలిస్టులు, అటు పత్రికా యజమానులు హర్షిస్తారనే మా విశ్వాసం.

నిన్న జారీ చేయబడిన ఆర్డినెన్సును పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం నలుగురు అధికారులతో ఒక కమిటీని నియమించినది. ఈ కమిటీ పత్రికల స్థోమతను పరిశీలించి వేతనాల బోర్డు నిర్ణయాలలో ఏమైనా మార్పులు, చేర్పులు అవసరమని భావిస్తే తదనుగుణంగా కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సులు చేస్తుంది. అంటే ఈ కమిటీ వేతనాలు నిర్ణయించటానికి ఇంతకు ముందు నియమించబడిన వేతనాల బోర్డు నిర్ణయాలనే ప్రాతిపదికగా తీసుకొంటుంది. ఆ తర్వాత కమిటీ సిఫార్సుల ప్రకారం కేంద్ర ప్రభుత్వం వేతనాలను నిర్ణయిస్తుంది. మరొక వేతనాల బోర్డును నియమించటం అన్న ఈ పద్ధతి అందరికీ న్యాయం జరిగేటట్టు చూడటంలో నేమి, అనవసరమైన కాలయాపన జరగకుండా వేతనాలను నిర్ణయించటంలో నేమి ఎక్కువ దోహదకరంగా ఉండగలదనటంలో సందేహం లేదు. వర్కింగ్ జర్నలిస్టులు, యజమానులు యీ కమిటీతో సర్వ విధాలా సహకరించ గలరని, సాధ్యమైనంత త్వరలో కమిటీ తన పనిని పూర్తి చేయగలదని ఆశిస్తున్నాము.

పశ్చిమ రాజ్యాల రాయబారులతో గ్రోమికో చర్చలు

శిఖరాగ్ర సమావేశ సన్నాహాలను గురించి

మాస్కో, జూన్ 13

రష్యా విదేశాంగ మంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికో శిఖరాగ్ర సమావేశానికి సంబంధించి అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ రాయబారులతో నేడు చర్చలు జరిపారని సోవియట్ వార్తా సంస్థ టాస్ ప్రకటించినది.

శ్రీ గ్రోమికో ఆహ్వానాన్ని పురస్కరించుకొని బ్రిటిష్ రాయబారి శ్రీ పాట్రిక్ రిలీ, అమెరికా రాయబారి శ్రీ లెవెలిన్ థాంప్సన్, ఫ్రాన్స్ రాయబారి శ్రీ మారిస్ డెజీన్‌గారలు రష్యా విదేశాంగ కార్యాలయం సందర్శించారు. శిఖరాగ్ర సమావేశ సన్నాహాలను గురించి జరుగుతున్న సమావేశాలలో ఇదొకటి. శిఖరాగ్ర సమావేశం ఎక్కడ ఎప్పుడు జరగాలన్న విషయం మొదలు కొని చర్చనీయాంశాలు ఏమిటన్న విషయం వరకు వీరు చర్చించారట. విదేశాంగ మంత్రుల సమావేశంలో ఏయే వేళల వారు పాల్గొనాలన్న విషయంపై గూడా చర్చలు జరిగాయని టాస్ ప్రకటించినది. ఇండియా, యుగోస్లావియా, హంగరీ ఉత్తర వియత్నాం, తూర్పు కొరియా, మంగోలియా, పోలండ్, చెకోస్లావేకియా, అల్బేనీ, తూర్పు జర్మనీ వైపున, స్వీడన్ వేళల రాయబారులను కూడా శ్రీ గ్రోమికో తలుసుకొన్నారట.

శ్రీ సి. వి. రామన్‌కు లెనిన్ శాంతి బహుమానం

న్యూఢిల్లీ, జూన్ 13

భారతీయ శాస్త్ర విజ్ఞాన అకాడమీ అధ్యక్షుడూ, నోబెల్ బహుమతి గ్రహీత అయిన భారతీయ శాస్త్రజ్ఞుడు శ్రీ సి. వి. రామన్‌కు, శాంతి పరిరక్షణ పోరాటంలో అసమాన సేవ చేసినందుకు అంతర్జాతీయ లెనిన్ శాంతిబహుమానం కలిగించబడినదని సోవియట్ వార్తా సంస్థ టాస్ ప్రకటించినది.

లెనిన్ బహుమతి ప్రదానోత్సవం క్రెమ్లిన్‌లో జరపబడినది.

అంతర్జాతీయ లెనిన్ శాంతి బహుమాన సంరూఢకుడు శ్రీ డిమిత్రోవ్ లెబ్జిన్ శ్రీ రామన్‌కు ఒక బంగారు పతకాన్ని, డిప్లమాను బహూకరించారు.

శ్రీ రామన్ సమ్మానానికి సమాధానమిస్తూ, తనకివ్వబడిన బహుమానం శాంతి అసాధనలో ఇండియా చేస్తున్న కృషి గుర్తించబడినదనటానికి చిహ్నమన్నారు.

శాస్త్రవిజ్ఞానం మారణాస్త్రాల నిర్మాణానికి ఉపయోగించ బడుతున్నందుకు ఆయన విచారం ప్రకటించారు.

ఈ మారణాస్త్రాల శక్తిని బహిర్గతపరించినదనీ, ఆపాటపై ఈ అయుధాలు ప్రయోగించినవారనీ. ఇతర దేశాలు కూడా వీటినితేకవిటికన్నశక్తి వంతమైన అయుధాలను తయారుచేసి తమపై ప్రయోగించటానికి అవకాశముస్న విషయాన్ని గుర్తించ లేకపోయినవని ఆయన అన్నారు. సద్భావులైన వారందరూ శాంతి అంతర్జాతీయ ప్రతిష్ఠంభనను తొలగించటానికి కృషి సాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

హిందీ తరగతులు

హైదరాబాద్, జూన్ 14

హైదరాబాదు హిందీ ప్రేమీమండలి సంయుక్త కార్యదర్శి శ్రీ చి. వెం. సుబ్రహ్మణ్యం ఇలా వ్రాస్తున్నారు:

హైదరాబాదు హిందీ ప్రేమీమండలి యాజమాన్యమున సుల్తానుబజారులోని హిందీ ప్రేమీమండలి కార్యాలయంలో ఆగస్టులో జరుగబోవు దక్షిణ భారత హిందీ ప్రచార సభవారి పరీక్షలకు ప్రాథమిక నుండి విశారదవరకు తరగతులు ఏర్పాటుచేయబడినవి, హైదరాబాదులోని దక్షిణభారత హిందీ ప్రచారసభ-ఆంధ్ర కార్యాలయంలోనూ ఒక్కడ పల్లెలో స్త్రీలకు ప్రత్యేకముగాను తరగతులు ఏర్పాటుచేయబడినవి.

ఏవంముల కార్యదర్శి హిందీ ప్రేమమండలి (బ్యాంక్ ఆఫ్ ఇండియాబిల్డింగు) 327, కాసిజస్రోడ్డు, హైదరాబాదు వారు తెలుసుకోవచ్చును.

భారతీయ భాషలపై విదేశభాషా ప్రాబల్యం

ఇండియా ఈనాడు భారత్, పాకిస్తాన్ లుగా విభక్తమైనా అదికైనప్పటికంగా ఒక ఉపఖండం ఈ ఉపఖండంలో నివసించే ప్రజలలో జాతి భేదాలు, భాషా భేదాలు, సాంస్కృతిక విభేదాలుకొన్ని ఉన్నప్పటికీ, మొత్తం మీద చూస్తే వారిలో సమాన లక్షణాలే ఎక్కువ. సమానమైన కొన్ని భారతీయ లక్షణాల నేవి వారిలో స్పష్టంగా గోచరిస్తాయి ఈ ఉపఖండంలోని జాతులు, భాషలు సంస్కృతులు, కొన్ని వేల సంవత్సరాలనుంచి ఒక దానితో ఒకటి సమన్వయించడం వల్ల యీ సారూప్యత సిద్ధించింది. జాతి విషయం అలా ఉంచి, ఆనాటి నుంచి భారత ఉపఖండంలో నాలుగు రకాల భాషలు ఉన్నట్లు తేలుతోంది 1. ఆస్ట్రో ఆసియాటిక్ భాషలు, 2 సైనో-టిబెటన్ భాషలు, 3 ద్రవిడ భాషలు, 4 ఇండో-యూరోపియన్ భాషలు.

రచన:
డాక్టర్ సునీతికుమార్ ఛటర్జీ

ఈ నాలుగు రకాలకు చెందిన భాషలు ఆదిలో ఉచ్చారణలోను వాక్య నిర్మాణంలోనూ, పదజాలంలోను ఒకదానితో ఒకటి భేదించినప్పటికీ, గడచిన 3 వేల ఏళ్ళుగా ఇవి ఒకదానిపై ఒకటి తమ ప్రభావాన్ని ప్రసరింపచేయడం వల్ల, వాటిలో యీ ప్రాథమిక విభేదాలకు అతీతమైన కొన్ని సమాజ లక్షణాలు ఏర్పడ్డాయి. క్రమంగా ధ్వనులు, మాటలు. వాక్య నిర్మాణంలోను కూడా కొన్ని పోలికలు పొడచూపాయి.

భారతీయ భాషలపై విదేశ భాషల ప్రాబల్యం కూడా ప్రసరించింది తద్వారా భారతీయ సంస్కృతి కూడా పరిణామాలకు లోనైంది. ఆర్యులు ఇండియాలో ప్రవేశించిన అనంతరం భారత ప్రజ ఒక జాతిగా రూపురేఖలు తీర్చి దిద్దుకుంది. ఆర్య భాషలో భారతీయ దృక్పథం అభివ్యక్త మయాయి అతీంద్రియ జ్ఞానాలు, వేదాలు, బ్రాహ్మణులు, మహాభారతం, పురాణాలు మొదలైనవన్నీ ఆర్య భాషలలోనే ఉన్నాయి అయితే, హరప్పా, మొహంజాదారో ముద్రలలోని భాష ఆర్య భాషా? ద్రావిడ భాషా? లేక మరే భాషా? అనే విషయం యింకా తేలలేదు.

వేదాలలో కూడా అనేక విదేశీ పదాలు కనిపిస్తాయి. క్రీ పూ. 1000 సంవత్సరాలకు పూర్వపు శతాబ్దులలో ఆర్యులు ఇండియాకు జాలినడకను తమకు మార్గ మధ్యంలో తటస్థించిన అస్సీరియో, బాబిలోనియను అదిగా గల జాతుల ప్రజల వద్దనుండి యీ పదాలను సంగ్రహించారు. ఈ విధంగా ఎరువు తెచ్చుకున్న పదాలలో ఒకటి మానం, అస్సీరియో, బాబిలోనియన్, హెబ్రూ భాషలో యీ పదం ఉంది అది వేదాలలోకి ఎక్కింది. తద్వారా అది ఆధునిక భారతీయ భాషలకు సంక్రమించింది.

ఈ మానమే ఇంగ్లీషులో మాండ్ అయింది. అస్సీరియో బాబిలోనియన భాషలో ఉన్న మనస్సూ అనే పదానికి హెబ్రూలో ఉన్న మినహ్ అనే పదానికి మానం అనేది రూపాంతరం.

కౌరవ, పాండవుల కాలం నుంచి, అనగా క్రీ. పూ. 10 వ శతాబ్ది మధ్య భాగం నుంచి, జరిగిన ఇండియా చరిత్ర స్థూలంగా తెలుసుకోడానికితగిన సాక్ష్యాధారాలు లభించాయి కౌరవ, పాండవుల కాలంలోనే నాలుగు వేదాలు సంకలనం చేయబడ్డాయి. ప్రథమ పర్యాయంగా వ్యాసమహర్షి వాటిని అజ్ఞాలంలోనే గ్రంథ రూపంలో లిఖించి ఉంటారు. ప్రాచీన ఇతిహాసాలను చరిత్రను రచించే సంప్రదాయం వ్యాసుని తోనే ప్రారంభమైంది. ఆయన ఇతిహాసిక రచనలే పురాణాలుగా ప్రసిద్ధి కెక్కాయి. ఈ యుగం తర్వాత, ఇండియా పైకి ఎక్కువమంది విదేశీయులు దండెత్తి రావడమో, లేదా వ్యాపార రీత్యలుగా రావడమో జరిగింది. అస్సీరియన్లు, ఆకెమినియా పెర్షియన్లు, గ్రీకులు, ఇరాన్ ప్రజలు, గ్రీకు వ్యాపారస్థులు, ఆ తర్వాత గుర్జరులు, హూణులు వంటి టర్కిష్ ప్రజలు, ముస్లిం అరబ్బులు, ముస్లిం టర్కులు, క్రైస్తవ ఆర్మీనియన్ వ్యాపారస్థులు, పశ్చిమ ఆధునిక యూరోపియ క్రైస్తవులు యీ విధంగా ఇండియాలో ప్రవేశించారు. ఈ ప్రజల ప్రాబల్యం ఇండియా పై గాఢంగా ప్రసరించింది. భారతీయ భాషలలోకి తెచ్చుకున్న విదేశీ పదజాలం ఇందుకు ఒక నిదర్శనం.

ఈ విదేశ పదజాలం రెండు విధాలుగా భారతీయ భాషలలోకి ప్రవేశించింది. విదేశీయులతో సన్నిహిత పరిచయం ఫలితంగా మాము వారి వద్ద నేర్చుకున్న కొన్ని కొన్ని పదాలను సామాన్య ప్రజానీకం వ్యవహారంలోకి తెస్తూ ఉండేవారు, ఒక వంక ఇదిలా జరుగుతూ ఉండగా మరొక వంక పండితులు విదేశ భాషల నుంచి వైజ్ఞానిక పారిభాషిక పదాలను సంస్కృతంలో ప్రవేశ పెడుతూ ఉండేవారు. ఈ విధంగా గ్రీకు నుండి "పిరింకుస్" (సారంగం) "దాఖ్మే" (నాణెం "నెమిదాలిస్" (గోధుమపిండి) పురాతన పెర్షియను భాషనుండి "అనిజారీ" (రేకు) "ముద" (మద్ర) మధ్యయుగాల పెర్షియను భాషనుండి "బోస్టు" (వ్రాత పుస్తకం) "సిక్కాకారా" (కంసాలి) "నానక్" (నాణెం) సంస్కృతంలో ప్రవేశించే. రూపాంతరం చెంది ఆధునిక భారతీయ భాషలకు కూడా సంక్రమించాయి హోరా. శేంద్ర, దెక్కన, అస్పుజిత్ జామిత, లియావ, పర్తినా, ఇస్తు, తవూరి, తాక్సిక వంటి శాస్త్ర సంబంధమైన పదాలు అనేకం గ్రీకు నుంచి సంస్కృతంలోకి ప్రవేశించాయి.

కాకపోతే వీటిలో కేంద్రంవంటి ఏవో కొన్ని పదాలు తప్ప తక్కినవి అదునిక వ్యవహార భాషలలోకి ప్రవేశించలేదు.

ప్రాచీన కాలంలో ఎక్కువగా పురాతన గ్రీకు భాష నుండి, పురాతన మధ్యయుగాల ఇరానియన్ భాషల నుండి భారతీయ భాషలలోకి పదాలు ప్రవేశించాయి, 1800 ఏళ్ళ క్రితం తమిళులు గ్రీకు వ్యాపారస్థులతో లావాదేవీలు ఉండేవి. సంగం కాలం నాటి పురాతన తమిళం లోకి మాస్టిక్స్ అనే గ్రీకు పదం (కొరడా) ప్రవేశించి "మట్టికై" గా రూపాంతరం చెందింది కయితే ఈ పదం ఇప్పుడు తమిళం నుంచి అంతర్ధానమై పోయింది. ప్రాచీన చైనా, ప్రాచీన టర్కీ భాషల నుండి కూడా కొన్ని పదాలు సంగ్రహించబడ్డాయి. ఉదాహరణకు జాహూర్ అనే పదం ప్రాచీన టర్కీ భాషలోని జెగిన్ లేదా జెగిర్ (ప్రభువు) అనే పదం నుండి ఉత్పన్నమైంది.

ముస్లిం ప్రభావం

గడచిన ఏడు వందలు లేక ఎనిమిది వందల ఏళ్ళుగా, భారతీయ భాషలపై ముస్లింల ప్రాబల్యం బాగా ప్రసరించింది. ఉత్తర భారతావనిని అయించిన మొదటి ముస్లింజాతి తురుష్కులు వారితోపాటు ఇండియాలోకి పార్శీ భాష ప్రవేశించింది. అయితే, టర్కీ పదాలు హిందూస్తాన్ లోకి 80, తెలుగులోకి 40 మాత్రమే ప్రవేశించాయి. గడచిన కొలది శతాబ్దాలుగా ఇండియాలో పార్శీ భాష ప్రాబల్యం బాగా వెల్లువలో అయింది పార్శీ పదాలతోపాటు పార్శీలోకి ప్రవేశించిన కొన్ని అరబ్బీ పదాలు కూడా భారతీయ భాషల్లోకి దిగుమతి అయాయి. ఈ అరువు పదాలు కొన్ని హిందూస్తానీద్వారా మరాఠీ, తెలుగు, కన్నడం, తమిళం, మళయాళం వంటి దక్షిణాది భాషల్లోకి కూడా ఎక్కాయి ఈ పదజాలం ముఖ్యంగా పరిపాలన, న్యాయశాస్త్రం, రెవెన్యూకు సంబంధించినవి. రెండు లేక మూడు వేల పార్శీ పదాలు భారత దేశం అంతటా ఈ విధంగా వాడుకలోకి వచ్చాయి. అయితే హిందూస్తానీలోకి ప్రవేశించిన పార్శీ పదాల సంఖ్య యింకా ఎక్కువే ఉంటుంది.

యురోపియ భాషల ప్రాబల్యం

ఇదే విధంగా భారతీయ భాషలకు యూరోపియ భాషలనుండి కూడా అనేక పదాలు ఉమ్మడి వారసత్వపు ఆస్తిగా సంక్రమించాయి వివిధ భారతీయ భాషలలో ప్రస్తుతం 300 పోర్చుగీసు పదాలు చలామణిలో ఉన్నాయి. బెంగాలీలో 100కు పైగా పోర్చుగీసు పదాలు ఉన్నాయి ఇవి పోర్చుగీసులు ప్రవేశపెట్టిన సంస్థలకు, క్రైస్తవ మతానికి, సంబంధించినవి కొన్ని దన్ను, ఫెంచి పదాలుకూడా భారతీయ భాషలలోకి వచ్చాయి. అయితే ఇతర విదేశ భాషల నుండి అరువు తెచ్చుకున్న పదాలకన్న ఇంగ్లీషునుండి అరువు తెచ్చుకున్న పదాలే ఎన్నో రెట్లు ఎక్కువ అని వేరే చెప్పనవసరం లేదు.

ఇండియా నుండి ఇంగ్లీషు వారు నిష్క్రమించారు గాని విజ్ఞానం, పరిపాలన, ఉన్నత విద్య, మొదలైనవి వాటికి వారి భాష మనకింకా అవసరమే. ఇంగ్లీషు భాషను విడనాడడం మనకే హానికరం. అధునిక విజ్ఞానానికి ఇంగ్లీషు రాజబాట.

ప్రపంచంలో జరిగి ఉన్న లేదా చెప్పి ఉన్న గొప్ప సంగతులన్నీ ఆభాష ద్వారా మనకు తెలుస్తాయి. సర్వజనాదరణీయమైన భాష లేదీ లేని, వివిధ భాషా సంకీర్ణమైన ఇండియా వంటి దేశంలో పరిపాలనా పాటవాన్ని, ఐక్యతను నిలబెట్టడానికి ఇంగ్లీషు సాధనంగా ఉపయోగిస్తోంది. ఇంగ్లీషు నుంచిసాంకేతిక శాస్త్రాలకి, విజ్ఞానానికి, రాజకీయాలకు, సంస్కృతికి సంబంధించిన కొత్త కొత్త పదాలనేకం భారతీయ భాషలలోకి వాడుకలోకి వస్తున్నాయి. సంస్కృతం నుండి, పురాతన తమిళం నుండి, అరబ్బీ నుండి పర్యాయ పదాలను సృష్టించడానికి మనం ఎంత పాటుపడ్డా ఇంగ్లీషు పదాలు వాడుకలోకి రాకుండా మనం నివారించలేక పోతున్నాం. అధునిక భారతీయ భాషలలోకి లెక్కకు మిక్కిలిగా ఇంగ్లీషు పదాలు ఎక్కుతున్నాయి అదటుంది, ఇంగ్లీషు భాష భారతీయ భాషలను శబలమైనవిగా, శక్తివంతమైనవిగా, సర్వ భావ వ్యక్తీకరణ దక్షమైనదిగా తీర్చిదిద్దడానికి తోడ్పడుతోంది ప్రత్యక్షంగాను, పరోక్షంగాను కూడా తన ప్రభావాన్ని ప్రసరింప చేసి, భారతీయ సంస్కృతిని, సారస్వతాన్ని, విజ్ఞానాన్ని అధుకీకరించి ఇండియాను తక్కిన ప్రపంచంతో సమీకరించడానికి దోహదం చేస్తోంది. అధునిక ప్రపంచ సంస్కృతి యావత్తూ ఇంగ్లీషులో నిక్షిప్తమై ఉండడం వల్లనే ఈ పని సాధ్యం అవుతోంది. విభిన్న సంస్కృతుల సమ్మేళనమే ఇండియా లక్ష్యం. ఇండియాలో ఈ మహత్తర లక్ష్య సిద్ధికి ఇంగ్లీషు తోడ్పడ చేస్తోంది సంస్కృతం తర్వాత ఇంగ్లీషే భారతీయ భాషలను సమన్వయ పరచి, అధునిక భారతీయ సంస్కృతిని వ్యక్తీకరించే సాధనాలుగా వాటిని తీర్చి దిద్దడానికి ఎక్కువగా తోడ్పడుతున్నది. భారత దేశానికి సంస్కృతం ఎంత అవశ్యకమో ఇంగ్లీషు అంతే అవశ్యకం, సంతతి భారత దేశంలో ఐక్యతను అభివృద్ధి చేస్తూ, వివిధ భారతీయ భాషల మధ్య సామరస్యాన్ని, సామరస్యాన్ని పెంపొందించడానికి ఇంగ్లీషు సహాయ పడుతున్న దనటంలో సందేహం లేదు.

("ఆకాశవాణి" సౌజన్యంతో)

ఆసియా క్రీడోత్సవంలో గెలుపొందిన సైనిక క్రీడాకారులకు జనరల్ తిమ్మయ్య సత్కారం

న్యూఢిల్లీ, జూన్ 12

టోకియోలో యిటీవల జరిగిన ఆసియా క్రీడల పోటీలలో 5 బంగారు పతకాలను గెల్చుకున్న నల్గురు సైనిక క్రీడాకారులను సైనిక ప్రధాని జనరల్ కె ఎస్ తిమ్మయ్య తన కార్యాలయానికి ఆహ్వానించి, వారందరికీ పైహోదాలకు ప్రమోటు చేశారు వారు కొత్త హోదాలకు సంబంధించిన పతకాలను ధరించిన వెంటనే వారి గౌరవార్థ మంత్రి శ్రీ కృష్ణమీనన్ వద్దకు వెళ్ళి శ్రీ తిమ్మయ్య పరిచయం చేశారు. ఉపరక్షణ మంత్రి, శ్రీ కొత్త రఘురామయ్య, సైన్యాధ్యక్షుడు ప్రధాని ఎయిర్ మార్షల్ ఎస్ ముఖర్జీ, నౌకా దళ ప్రధాని వైస్ అడ్మిరల్ ఆర్. డి కటారి, ఆర్మీ సలహా దారు, శ్రీ యస్ జగుళాదార్ అదనపు కార్యదర్శి, శ్రీ పౌచ్ సిరీస్ ప్రభృతులు కూడ అక్కడ వున్నారు.

పాట్ పుట్‌లో బంగారు పతకాన్ని గెల్చుకొన్న జమేదారు పార్దుమాన్ సింగ్ సైనిక ఆశ్విక దళంలో రిసాల్దార్ హోదా యివ్వబడింది నాలుగు వందలు, రెండు వందల మీటర్ల పోటీలో రెండు బంగారు పతకాలు గెల్చుకొన్న హవల్దార్ మిల్కాసింగ్‌కు జమేదారు హోదా లాన్సు నాయక్ బిల్కార్ సింగ్‌కు జమేదారు హోదా యివ్వబడ్డాయి. ఆసియా కీలం పోటీ సైనిక క్రీడాకారులు టోకియోకు వెళ్ళేముందు వారిని పోత్సహించే నిమిత్తం ఒక్కొక్కరికి రూ 100 లను జనరల్ తిమ్మయ్య మంజూరు చేశారు

ఫ్రాన్స్ నెదుర్కొంటున్న సమస్యలు

ప్రధాని డిగాల్ వివరణ

పారిస్, జూన్ 13

ఫ్రాన్స్ ప్రధాని జనరల్ డిగాల్ నేడిక్కడ తన ప్రభుత్వం, ఫ్రెంచి ప్రజల ఎదుర్కొనవలసిన బహుముఖమైన సమస్యలను గురించి ప్రసంగించారు

జనరల్ డిగాల్ పేర్కొన్న సమస్యలిని "అల్జీరియాను శాంతింప చేయటం ఫ్రాన్స్ అల్జీరియాలు ఒక్కటేనన్న విధంగా వ్యవహరించటం, ఆఫ్రికా మెడిటరేనియన్ కాలనీలలోని ప్రజలతో రాజకీయ పరిస్థితి సంబంధాలను పెడరల్ పద్ధతిలో పెంపొందించటం. పరస్పర సహకార పద్ధతిపై మొరాకో, ట్యునీషియా ఇండోచైనాలతో సత్సంబంధాలను ఏర్పరచుకొనటం"

జనరల్ డిగాల్ తన రేడియో, టెలివిజన్ ప్రసంగంలో మరొక బ్రహ్మాండమైన సమస్యను గురించి కూడా ప్రస్తావించారు. ఈ సమస్య పశ్చిమ రాజ్యాలలో ఫ్రాన్స్ పరిస్థితికి సంబంధించినది. పశ్చిమ రాజ్యాలలో ఒకటైన ఫ్రాన్స్ కేవలం పశ్చిమ రాజ్యాలనే అంటిపెట్టుకొనకుండా పశ్చిమ రాజ్యాలలో తగిన స్థానం పొందాలని, శాంతి భద్రతలను సంపాదించటానికి స్వతంత్రంగా వ్యవహరించాలని ఆయన అన్నారు.

కొత్త కాపీరైటు చట్టం

గ్రంథకర్తలకు కలిగే ప్రయోజనాలు

రచన:
శ్రీ టి. ఎస్. కృష్ణమూర్తి
ఎమ్ ఎస్‌సి.,

సాహిత్యం, నాటకాలూ, కళాత్మక రచనలూ, సంగీత కృతులూ సినీ మాటో గ్రాఫ్ ఫిల్ములూ, రికార్డులూ ఈవిధంగా కాపీరైటుచట్టం పరిధిలోకి వస్తాయి. వీటన్నిటినీ కూడా యీ చట్టం క్రింద రిజిస్టరు చేసుకోవచ్చును.

ఈ కాపీరైటు చట్టం క్రింద తమ రచనలు రిజిస్టర్ చేసుకోవడం వల్ల రచయితలకు కలిగే ప్రయోజనాలను గురించి పరిశీలిద్దాం ఇల్లా రిజిస్టర్ చేయబడిన పుస్తకాలపై కాపీరైటు కార్యాలయం ముద్ర వేయబడుతుంది. ముద్ర వేయబడిన అగ్రగంథం ఉత్తరోత్తరా లావా దేవీలు వచ్చినట్లయితే న్యాయస్థానాలలో సాక్ష్యంగా పనికి వస్తుంది.

ముద్రింపబడిన గ్రంథాల విషయంలో ఇంతకంటే ఎక్కువ సాక్ష్యం అవసరం లేదు.

ఇక, ముద్రింపబడని రచనలను కూడా యీ కొత్త చట్టం క్రింద నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించబడింది. గ్రంథ కర్తలు తమ వాత ప్రతులను కాపీరైటు కార్యాలయానికి పంపి రిజిస్టరు చేయించుకోవచ్చును అప్పుడు ఆ గ్రంథ కర్తలు తమ రచనలను పత్రికలకు గానీ, ప్రచురణకర్తలకు గానీ పంపినప్పుడు గ్రంథ చౌర్యం జరగకుండా ఆ వాత ప్రతులకు రక్షణ లభిస్తోంది.

కాపీరైటు కార్యాలయం వారు కూడా ఆ వాత ప్రతిని విప్పకుండా అలాగే ఉంచి, దానిపై తమ కార్యాలయం ముద్ర వేస్తారు అందువల్ల ఉత్తరోత్తర ఆ వాతప్రతికి గ్రంథ చౌర్యప్రమాదం సంభవించినప్పుడు గ్రంథకర్త తన దగ్గర కాపీరైటు కార్యాలయపు వారి ముద్ర వున్న వాత ప్రతిని న్యాయస్థానంలో సాక్ష్యంగా దాఖలు పరచవచ్చును.

అలాగే పూర్తి వాత ప్రతినే గాక వాత ప్రతిలోని కొన్ని భాగాలను కూడా నమోదు చేసుకునేందుకు యీ చట్టం క్రింద అవకాశం కల్పించబడింది వాత ప్రతిని గానీ లేదా అందులో భాగాన్ని గానీ రిజిస్టరు చేసిన తరువాత తిరిగి పంపించ వలసిందని గ్రంథకర్త కోరితే కాపీరైటు కార్యాలయం ఆ కోరికను మన్నిస్తుంది.

గ్రంథకర్త తన దరఖాస్తుతో బాటు అదనంగా మరొక వాత ప్రతిని పంపితే దానిని కాపీరైటు కార్యాలయం భద్రపరిచి, దహన్యంగా ఉంచుతుంది

కొన్ని పురాతన రచనల విషయంలో గ్రంథకర్తల లేదా ప్రచురణకర్తల చిరునామాలు తెలియని సందర్భాలు అనేకం ఉండవచ్చును. అలాంటి సందర్భాలలో ఆ రచనలను ఉపయోగించుకోదలచిన వారికి కాపీరైటు యజమాని ఎవరో ఎవరితో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపాలో తెలియకపోవచ్చు. యీ కొత్త కాపీరైటు చట్టం అలాంటి ఇబ్బందులను పరిష్కరిస్తుంది కాపీరైటు కార్యాలయంలోని రిజిస్టరులో అక్కడ రిజిస్టరు చేయబడిన రచనల కాపీరైటు యజమానుల చిరునామాలు ఉంటాయి కాపీరైటు కార్యాలయానికి వాని చిరునామాలను తెలుసుకోవచ్చును

అంతేగాక కాపీరైటు యజమానుల పేర్లలోగానీ, చిరునామాలలో గా మార్పులు వచ్చుట్టయితే కాపీరైటు రిజిస్టరులో ఆ మార్పులను చేయించేదుకు యీ చట్టం నిబంధనల క్రింద అవకాశం ఉంది. ఆ మార్పులు చేయాలని పెట్టుకునే దరఖాస్తుతో బాటు లైసెన్సు పత్రాల ప్రతులను కూడా జతపరచాలి

కాపీరైటు కార్యాలయంలోని రిజిస్టరును చూసి సమాచారం తెలుసుకోదలచిన వారి ఉపయోగార్థం గ్రంథకర్తల సమాచార సూచికలూ, గ్రంథాల పేర్లు జాబితాలూ ప్రత్యేకంగా సిద్ధం చేయబడుతున్నాయి.

కాపీరైటు చట్టం క్రింద నమోదు చేసుకునేందుకూ, ఆ తరువాత ఆ విషయాలలో ఏమైనా మార్పులు చేసుకునేందుకూ మాము మాత్రంగానే రుసుము వసూలు చేయబడుతుంది.

ఈ చట్టం క్రింద నమోదు తేయబడే గ్రంథాల సంఖ్య హెచ్చుదలతోబాటు కాపీరైటు రిజిస్టరు ఉపయోగాలు హెచ్చుతాయి.

భద్రతామండలి అధ్యక్షునికి గ్రీస్ ప్రతినిధి లేఖ

సైప్రస్ పరిస్థితి శాంతికి భంగకరమని ఫిర్యాదు

ఐక్యరాజ్యసమితి (న్యూయార్కు). జూన్ 13

సైప్రస్ పరిస్థితి, దానికి సంబంధించిన అంతర్జాతీయ వ్యవహారాలు తూర్పు మధ్యధరా ప్రాంతంలో శాంతికి భంగం కలిగిస్తున్నాయని గ్రీస్ నేడు భద్రతామండలికి తెలియ పరచినది.

గ్రీస్ శాశ్వత ప్రతినిధి శ్రీ ఫిలిప్ సెలమస్ ఈ విషయం తెలియ జేస్తూ మండలి అధ్యక్షునికి ఒక లేఖ వ్రాశాడు

మైనారిటీ వర్గాలైన తురుష్కులు గ్రీకులపై దౌర్జన్యాలు సాగించటంలో ముందుముందు పెద్ద దాడి జరగగల ప్రమాదం దాగి ఉన్నదని ఆయన వ్రాశాడు. - రాయిటర్

పాక్ సరిహద్దు సమీపంలో భారతీయుని హత్య

కలకత్తా, జూన్ 10

భారత భూభాగంలోనికి అక్రమంగా ప్రవేశించిన 9 మంది పాకిస్తానీయులు అహాఫ్ అలీ అనే భారతీయుడు మే 30వ తేదీన హత్యచేశారని నేడిక్కడకు చేరిన అధికార వార్తల వల్ల తెలుస్తున్నది

హత్యచేసిన 9 మందిలో కొందరు పోలీసులు, చౌకీదార్లు కూడా ఉన్నారట. హత్య చేయబడిన వ్యక్తి వద్ద నుంచి 820 రూపాయలను దోచుకొనబడినవని కూడా వార్త వల్ల తెలుస్తున్నది కూచీ బీహార్, డిప్యూటీ కమిషనర్ ఈ విషయమై తూర్పు పాకిస్తాన్ అధికారులకు తీవ్ర అభ్యంతరం తెలియ చేశారు. ఈ నెల 12 వ తేదీన 6 గురు పాకిస్తానీయులు దాడి జరిపినట్లు మురుగాన్ నుండి మరో వార్త వచ్చినది.

రాబడి పన్ను చెల్లింపు

న్యూఢిల్లీ, జూన్ 13

జీతమూ, సెక్యూరిటీలపై వచ్చే వడ్డీ మొత్తంగాక ఇతర ఆధారాల వల్ల రాబడి పన్ను చెల్లించవలసి వచ్చేటంత ఆదాయం గలవారు రాబడి పన్ను చట్టంలో 18-ఎ విభాగం మేరకు వచ్చే ఏడాదికి రాబడి పన్నుమీ సూపర్‌టాక్స్‌నూ ముందుగా నే నాలుగు హాయిదాలలో అంటే జూన్ 15, సెప్టెంబరు15, డిసెంబరు15, మార్చి 15 వ తేదీల నాటికి చెల్లించవలసి వుందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ నేడొక అధికార ప్రకటన చేసింది.

మీకుతెలియునా?

తేయాకు ఎగుమతుల అభివృద్ధి

మద్రాసు, జూన

బ్రహ్మాండంగా ప్రారంభించబడినది....

ఎలక్ట్రిక్ యంత్రంతో వాచీలను రిపేర్ చేయించుకొనడానికి, కొనుగు చేయించుకొనడానికి నమ్మకమైన కేంద్రం కొత్తగా తెరచిన సందర్భంగా స్టాక్‌లో ప్రత్యేకమైన తగ్గింపు. ఈ సువర్ణావకాశాన్ని వినియోగించుకొనండి

మోడరన్ వాచ్ కంపెనీ
ముర్గీ చౌక్, నిజాంపాహాడ్
హైదరాబాద్
(Khan & Sons)

పోలీసు ఆఫీసర్ అందజేసిన శుభవార్త!

నా బంధువు ఒకాయన మూడు వేలలనుంచి పిచ్చితో బాధపడేవాడు ఎన్ని చికిత్సలు పొందినా లాభం లేకపోవుట వల్ల అయనను ఆశ్రమానికి హైదరాబాద్‌లోని చార్ మినార్ నివేదనముగల పరిగణ్ చౌక్ మైదాన్‌లో రాజ వైద్య పండిట్ మనోహర్‌లాల్ మిశ్రాచే నిర్వహించబడుచున్న ఉచ్చేస్ ఆలమ్ పిచ్చి ఆస్పత్రిలో చేర్చారు. ఆస్పత్రిలో చేసిన కేవలం రోజులనే గుణమిచ్చి అయనకు పూర్తిగా స్వస్థత చేకూరినది చికిత్సకైన ఖర్చు 87-8-0 మాత్రమే "మెంటల్ ఆయిల్"కు మరో రూ 4/బు ఖర్చయింది

ఇట్లు ద్వారకానాథ్, రిటైర్డ్ డిప్యూటీ పోలీసు కమీషనర్, హైదరాబాద్.

ది హైదరాబాద్ ఐరన్ అండ్ స్టీల్ వర్క్స్ లిమిటెడ్

1956 సంవత్సరపు కంపెనీల చట్టంలోని 412 (2) సెక్షన్ అనుసరించి సభ్యులకు ప్రకటన

ఈ క్రింద పేర్కొనిన దరఖాస్తులు, కేంద్ర ప్రభుత్వానికి, వారి ఆమోదాన్ని పొందుటకై, సంబంధపడుచున్నవని. ఇందు మూలముగా కంపెనీ సభ్యులకు తెలియజేయడమైనది.

1. 1956 సంవత్సరపు కంపెనీల చట్టంలోని 226 వ సెక్షన్ ప్రకారం అవసరమైన విధంగా కంపెనీ మేనేజింగ్ ఏజంట్లుగా, సికింద్రాబాద్‌లోని తోకారామ్ మాగన్‌లాల్ అండ్ సన్ వారిని నియమించడానికి దరఖాస్తు.

2. 1956 సంవత్సరపు కంపెనీల చట్టంలోని 269వ సెక్షన్ ప్రకారం సూపరింటెండెంట్ కంట్రోల్‌కు లోబడి మేనేజింగ్ ఏజంట్ల నియామకం జరగేటంతవరకు, 29-8-1957 నుంచి కంపెనీ యొక్క రోజువారీ వ్యవహారాలను చూడడానికై డైరక్టర్-ఇన్-చార్జిగా శ్రీ మాగన్‌లాల్‌ను నియమించుటకును నెలకు రు 1,000 (రూపాయిలు ఒక వెయ్యి మాత్రమే) రెమ్యూనరేషన్‌తో డైరెక్టర్ బోర్డుకు డైరెక్టర్లను నియమించడానికి దరఖాస్తు.

3. 1956 సంవత్సరపు కంపెనీల చట్టంలోని 312వ సెక్షను ప్రకారం డైరెక్టర్ల సిట్టింగ్ ఫీజును, వారు హాజరయ్యే ప్రతి మీటింగుకు, ప్రతి సారి ఒక్కొక్క డైరెక్టరుకు ఇవ్వబడుతున్న వాటి రు 25/- నుంచి రు. 50/- వరకు పెంచడానికి దరఖాస్తు.

బోర్డు ఆదేశానుసారం
మాగన్‌లాల్
డైరెక్టర్-ఇన్-చార్జ్

ఉభయ నగర ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తున్న మేటి చిత్రం

శివశక్తి ఫిలిమ్స్ వారి

నాగలోక్

నిరూపరాయ్, సాహు మోడక్, శివాలి, కృష్ణకుమారి

దర్శకుడు: బాబూభాయ్ మిస్త్రీ సంగీతం: రామ్‌లాల్ హీరాపన్నా

ప్రభాత్ హైదరాబాద్ మనోహర్ సికింద్రాబాద్

ఆటల సమయాలు: 3-30, 6-30, 9-30

(Trupix) - విజయ రిలీజ్ -

మీకు అత్యంత వినోదాన్నిచ్చే ఏకైక చిత్రం...

నియోలైట్ ఫిలిమ్స్ వారి

చాల్ బాజ్

నటీనటులు: రాజ్‌రాజ్, కె. ఎన్. సింగ్, నిమి, పద్మి, డేవిడ్, భగవాన్

దర్శకత్వం: సూరజ్‌భాయ్ భట్ సంగీతం: చిత్రగుప్త

అశోక్ - హైదరాబాద్

ఆటల సమయాలు: 3-30, 6-30, 9-30

(Trupix) - విజయ రిలీజ్ -

నేడే చూడండి! నేడే చూడండి!!

మోడరన్ థియేటర్స్ వారి

ఆలీబాబా 40 దొంగలు

(తెలుగులో పూర్తి గేయాలతో చిత్రం)

నటీనటులు: భానుమతి, పద్మిని, తంగవేలు, ఎం. జి. రామచంద్రన్

చిత్రటాకీస్-సికింద్రాబాద్

ఆటల సమయాలు: 2-30, 6-00, 9-30

- పూర్ణ రిలీజ్ -

(Cima)

వారఫలాలు

15-6-1958నుంచి 21-6-1958వరకు

టి. యస్. పి. శాస్త్రి

గమనిక:- వెంకట, పంచాంగాలు 29 వరకు తేడా; 31 మంది ప్రత్తి నూలు తేడా, నూనెలు, పెరుగుతనగప్పు వారాంతమందు మంది. ధాన్యాలు, అపరాలు నిలకడగా ఉండును.

మేషం

(అశ్విని; భరణి; కృత్తిక 1)

ఈ వారం మీకు జయప్రదంగా ఉంటుంది. లౌకిక వ్యవహారాలలో పేరు ప్రతిష్టలు సంపాదిస్తారు. ధనాదాయం పెరుగుతుంది. కుటుంబంలో పుణ్య శుభకార్యాలు జరగవచ్చును. బంధువర్గపు కార్యక్రమాలు మీరు పైన వేసుకొని నిర్వహించవలసి వస్తుంది. మీ ఆరోగ్యం బాగుంటుంది. కోర్టు కచ్చేరి పనులు నిర్విఘ్నంగా కొనసాగును. స్థిరాస్తి ప్రయత్నాలకు అటంకాలు కల్గును. అకస్మాత్తుగా గొప్ప సహాయం లభిస్తుంది. వృత్తి వ్యాపారాలు గౌరవప్రదంగా జరుగును. ఉద్యోగం ప్రోత్సాహంగా ఉంటుంది. 15,16 మనోభీతి, లాభం లేని శ్రమలు, ప్రయత్న భంగం, విరోధాలు, 17 నుంచి 21 విందులు కార్యజయం. ప్రయాణాలు, ధనలాభం.

తుల

(చిత్త 3,4; స్వాతి; విశాఖ 1, 2, 3)

మీ అంచనా ప్రకారం డబ్బు రాబడి ఉండదు. ఖర్చులు పెరిగిపోవడం వల్ల ఒకప్పుడు ఋణం చేయవలసి వస్తుంది. పుణ్యకార్యాలకు ఇతరులకు సహాయం చేయడం కొనసాగిస్తారు. సహచరులతో అంతరంగిక శత్రుత్వాలు కల్గు సూచనలున్నవి. స్థిరాస్తి అభివృద్ధికి యంత్ర సామగ్రి కొనుటకు, అమ్ముటకు అనుకూలంగా ఉంది. ఆరోగ్యం అంతగా బాగుండదు. అయుధాల వల్ల గాయాలు తగలకుండా చూచుకోవాలి. వృత్తి వ్యాపారాలలో శ్రమ పెరుగుతుంది, ఉద్యోగంలో ఉత్సాహముండదు. 16 నుంచి 19 కోపం, అశాంతి, భోజనం, కార్యాటంకం, డబ్బు ఖర్చు 20,21 గౌరవం, ధనాదాయం, అధికారుల దర్శనం, ఉత్సాహం.

వృశ్చికం

(విశాఖ 4; అనూరాధ; జ్యేష్ఠ)

ఈ వారంలో కొంత శ్రమపడి మొదలుపెట్టిన వ్యవహారాలు పూర్తి కాగలవనే ధైర్యం కల్గుతుంది. ధనసంబంధమైన ఆశాలు కలగవచ్చు. కుటుంబంలో అశాంతి ఉంటుంది. సంతానం వల్ల సంతోషం కల్గుతుంది. అధికారుల వల్ల సహాయం పొందుతారు. స్థిరాస్తి పనులు వస్తు సామగ్రి కొనుగోలు వ్యవహారాలలో పేచీలు తలెత్తుతాయి. మీరు ఎదురుచూస్తున్న వార్త సంతోషానికి కలదు. వృత్తి వ్యాపారాలలో స్థిమితం ఏర్పడుతుంది. ఉద్యోగంలో మార్పులుండవు. 15,16 మానహాని సుఖం, ధన సహాయం, శైథిల్యం, 17 నుంచి 21 విరోధాలు, అనారోగ్యం, వస్తు ధన నష్టం.

ధనుస్సు

(మూల; పూర్వాషాఢ; ఉత్తరాషాఢ 1)

మీ ఆశయములకు కొన్ని ఆటంకాలు కలుగును, అందువల్ల మనస్సు కలతపడుతుంది. డబ్బు ఖర్చులు ఎక్కువగుటవల్ల ఋణం చేయవలసి వస్తుంది. నూతన ప్రయత్నాలు ప్రారంభించుముందు వెనుకముందూ ఆలోచించుట మంచిది. పెండ్లి వంటి పనులకు దూరప్రయత్నాలు మిత్రులుగా ఉండేవారు చేస్తారు. స్థిరాస్తి వల్ల డబ్బు ఖర్చవుతుంది. కోర్టు వ్యవహారాలు దూరంగా ఉండడం మంచిది. వృత్తి ఉద్యోగాలలో అనుకూలత ఉంటుంది. 15 నుంచి 19 సంఘ వ్యామోహం, ధనాదాయం, దూర దేశం నుంచి సంతోషవార్తలు 20,21 ఆరోగ్యం, మనోవేదన, ఆకాల భోజనం.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4; శ్రవణం; ధనిష్ఠ 1,2)

ఈ వారం మీకు సంతోషం ఉంటుంది ఇతరులవల్ల సామాన్యమైన పనులు చేయకలుగుతారు. పనులకు మనుష్య బలం చేకూరుతుంది. మీ శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. గొప్ప వ్యక్తులను కలుసుకుంటారు. దూర బంధువుల నుంచి శుభవార్తలు వస్తాయి. కుటుంబంలో అనుకూల మార్పులు వచ్చును శుభ కార్యాలలో పాల్గొంటారు. ఆదాయం పెరుగుతుంది, దేవతా దర్శనం ప్రాప్తిస్తుంది వాహనములు, భూములు కొంటారు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహంగా ఉండును. ఉద్యోగం అభివృద్ధిగా ఉంటుంది 15,16 మనోభీతి, కార్యాలస్యం, అడ్డంకులు, ధనవ్యయం, 17 నుంచి 21 కార్యజయం, వ్యవహార అనుకూలత. పెద్దల దర్శనం, ఉత్సాహం.

కుంభం

(ధనిష్ఠ; 3,4 శతభిషం; పూర్వాభాద్ర 1,2,3)

మీరు ఈ వారం ఈ తేదీవరకు కొంత దరఖాస్తు ఆగి మరో వారం. రాబడికి మించిన ఖర్చులు నేర్చారు. అటుపంటి ప్రస్తుతం సమస్యలు కనబడినా ధాని తగ్గిపోతాయి. కుటుంబంలో అశాంతి తొలగిస్తారు. సంతానంవల్ల సమస్యలుండవు. కుటుంబసభ్యులు అశాంతి తగ్గి మనస్సు ఒక ధృవర్గంతో సహకార్యాలు రావచ్చును. స్థిరాస్తి అభివృద్ధి చేయడం కలుగుతారు. మీరు కొంత కాలంగా ఎదురుచూస్తున్న సమయంలో అనుకూల వార్త వస్తుంది. వృత్తి వ్యాపారాలు లాభదాయకంగా ఉండును, ఉద్యోగం సంతోషంగా గడిచి పోతుంది. 15 నుంచి 19 అనుమానాలు డబ్బు చిక్కుల కార్యభంగం, అశాంతి, 20,21 వ్యవహార అనుకూలత, సంఘ కార్యాలు ధనప్రాప్తి.

మీనం

(పూర్వాభాద్ర 4; ఉత్తరాభాద్ర; రేవతి)

మీరు చేసే పనులకు ఆటంకాలు వస్తాయనే సందేహాలు కల్గుతూ ఉంటాయి. స్థిరాస్తి, అమ్మకం పనులు అనుకూలించును. ఇతరుల చేతిలోనుంచి మీకు రావలసిన డబ్బు వస్తుంది. విచిత్ర వస్తువులను కొంటారు. కుటుంబంలో సంతోష కార్యాలు జరుపుకొంటారు. కోర్టు కచ్చేరి వ్యవహారాలలో అలస్యమైనప్పటికీ సందర్శనలు కల్గును. శుభ కార్యాలోచనలు ఒక నిర్ణయానికి వచ్చును. వృత్తి వ్యాపారాలలో స్థంభ ఏర్పడును, ఉద్యోగం వినుగుదలగా ఉండును, 15,16 మానోధైర్యం, ఖర్చులదిగ్భ్రమం, శుభవార్తలు, కార్యజయం, 17 నుంచి 21 డబ్బుఖర్చు, ప్రయాణాలు, అసంతృప్తి, విరోధాలు, శుభకార్యం.

ఆంధ్రజనత

సోమవారం, జూన్ 16, 1958

హైదరాబాద్

405.4 మీటర్లు (740 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్: కార్యక్రమ వివరణ 7-00 తెలుగున వార్తలు 7-15 ధోందూశాస్త్రి కుస్తాపూర్ కర్ హిందూస్థానీ గాత సంగీతము 7-45 కన్నడమున వార్తలు 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 కర్ణాటక సంగీత పాఠము 8-45 నాదస్ అలీఖాన్: తబ్లా 9-00 ప్రసార సమాప్తి

మ॥ 12-30 సుగమ్ సంగీత్ 12-50 మరాటీలో వార్తలు 1-00 వాద్య సంగీతము 1-10 శాస్త్రీయ సంగీతము 1-50 తెలుగున వార్తలు 2-00 వాద్య సంగీత్ 2-10 ఉర్దూలో వార్తలు 2-20 సుగమ్ సంగీత్ 2-30 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసీమ: 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామసీమ:కథ 7-30 వీళ్ళతో చేగలేము: నలహారాయుడు (ప్రసంగము) దేవులపల్లి వెంకటకృష్ణశాస్త్రి; తెలుగు ప్రసంగ కార్యక్రమముల నిర్వాహకులు, హైద్రాబాద్ 7-40 చిత్తగించవలెను-లోకల ఉత్తరాలకు జవాబులు 7-45 టి.టి సీత ఉపద్రష్ట కృష్ణమూర్తి: వయొలిన్, పుచ్చా సుబ్బారావు: మృదంగం 8-45 గిటార్ 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు. 9-30 సుగమ్ సంగీత్ 9-45 వాదన్ అలీఖాన్: తబ్లా 10-00 ధోందూశాస్త్రి కుస్తాపూర్ కర్: హిందూస్థానీ గాత సంగీతము 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

857.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 ప్రసారతరంగిణి 6-40 భక్తిరంజని 7-00 తెలుగున వార్తలు 7-15 శిష్టప్రహ్మయ్యశాస్త్రి వయొలిన్ 7-45 సంగీత కిరణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసారసమాప్తి.

మ॥ 1-00 సుగమ సంగీతము 1-30 శాస్త్రీయవాద్యసంగీతం1-40హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 వీళ్ళతో చేగలేము. నలహారాయుడు ఎసంగము 7-40 విరాసు సంగీతము 7-45 ఎస్. విశాఖపాణి, వయొలిన్ కొవ్విడి వెంకటరావు: మృదంగం: సన్నివరపు గోపాలం: ఘటం 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఆంగ్లము ఎసంగము కె. ఆర్. శ్రీనివాసయ్యగారు 9-25 ఫిల్మ్‌గీతాలు 9-45 ఎస్ ఎస్ కరణాగతి: హార్మోనియం: కొత్తపల్లి వెంకటేశ్వర్లు: మృదంగం: కొత్తపల్లి సుబ్రహ్మణ్యశాస్త్రి 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

మాక్మిలన్ విమాన ప్రయాణం

ఒట్టావా, జూన్ 14

బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్ ఇక్కడి విమానంలో బయలుదేరి లండన్ వెళ్లారు.

ప్లాస్టిక్ వస్తువుల ఉత్పత్తి పెరుగుదల

కేంద్రమంత్రి శ్రీ షా వివరణ

బొంబాయి, జూన్ 13

గత పది సంవత్సరాల్లో ప్లాస్టిక్ వస్తువుల ఉత్పత్తి, ఈ వస్తువులకు కావలసిన ముడిసరుకుల ఉత్పత్తి పరిశ్రమ హెచ్చిందని భారత ప్రభుత్వ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ మనుభాయ్ షా ఈరోజున ఇక్కడ వెల్లడించారు.

11 వ అఖిల భారత ప్లాస్టిక్ వస్తువుల ఉత్పత్తిదార్ల సభలో మంత్రి ప్రసంగిస్తూ, ప్లాస్టిక్ వస్తువుల తయారీకి కావలసిన ముడి సరుకు ఉత్పత్తి 1947 లో ఒక కోటి రూపాయలు విలువచేసేదిగా ఉండగా 1957 లో 10 కోట్ల రూపాయలపైగా విలువ చేసేదిగా ఉందనవని అన్నారు.

ప్లాస్టిక్ పరిశ్రమ అభివృద్ధి ఈ పరిశ్రమకు కావలసిన ముడివస్తువులపైనా, పరికరాలపైనా, పనిముట్లపైనా ఆధారపడిఉన్నదని మంత్రి చెప్పుతూ 1931 సంవత్సరంనాటికి ఈ పరిశ్రమకు కావలసిన ముడి వస్తువుల 160 లక్షల పౌండ్లవరకు అత్యవసమయ్యే అవకాశం ఉన్నదని అన్నారు. ఈ పరిశ్రమకు పాలిస్టరిన్, పాలిథీన్, పి.వి.సి అనే మూడు ముడిపదార్థాలు ముఖ్యంగా కావలసి ఉన్నది 1957లో ఈ మూడు ముడిపదార్థాల వినియోగం 70 లక్షల పౌండ్లు మాత్రమే. ప్లాస్టిక్ వస్తువుల తయారీ పరిశ్రమ ఈ ముడిపదార్థాలను భారీఎత్తున ఉపయోగించుకోడం అవసరం అని మంత్రి అన్నారు. ఈ ముడిపదార్థాల ఉత్పత్తికి ప్రభుత్వం తీసుకొన్న చర్యలను శ్రీ మనుభాయ్ షా వివరిస్తూ 140 లక్షల పౌండ్ల పాలిథీన్‌ని ఉత్పత్తి చేయగల రెండు పథకాలకు ప్రభుత్వం లైసెన్సులు ఇచ్చిందని అన్నారు. వీటిలో ఒకటి యంత్రాగారం వచ్చే సంవత్సరారంభంలో ఉత్పత్తి ప్రారంభిస్తుందనీ రెండవది ఒక సంవత్సరం తరువాత ఉత్పత్తి ప్రారంభిస్తుందనీ ఆశించబడుతున్నదనీ అన్నారు. కాల్షియం కార్బైడ్ నుంచి పి.వి.సి ఉత్పత్తి చేసే పథకానికి తుదిరూపు ఇవ్వబడిందనీ ఈ ముడిపదార్థాన్ని తయారుచేసే కర్మాగారం ద్వితీయ ప్రణాళికాకాలం ముగిసేలోపుగా ఉత్పత్తి ప్రారంభిస్తుందని ఆశించబడుతున్నదనీ ఆయన అన్నారు. పాలిస్టరీ ఉత్పత్తికి కర్మాగారం స్థాపించడంతో 1957 లో ఈ పరిశ్రమాభివృద్ధి నూతనఘట్టంలో ప్రవే

(మిగతా 4 వ పేజీలో)

ధరవరలు

కొత్తూరు సీతయ్య గుప్త & కొడుకులు

హైదరాబాద్
ఉస్మాన్‌గంజ్ ఫోన్: 4255

14-6-1958 శనివారం

సన్నబియ్యంకొత్త	68-8-0	69-3-0
కొత్తవి రూ॥	49-0-0	52-0-0
రూ॥ ఎక్కువలు	56-00	58-8-0
19 వ నెంబరు	53-0-0	56-0-
గొట్టి బియ్యము	47-0-0	49-0-0
34 నెంబరు రూ॥	64-0-0	65-0-0
కుమరు రూ॥	58-0-0	63-9-0
పల్లిశోలాలు రూ॥	81-0-0	82-0-0
కె. 12 బియ్యం	58-0-0	59-0-0
శొన్నలు-తెల్లవి	39-8-0	41-0-0
" దట్టి	37-0-0	39-0-0
" సన్న	37-0-0	
పసుపు	48-0-0	50-0-0
రుండలు	58-0-0	58-8-0
బిరకందులు రూ॥	47-14-0	49-0-0
నువులు	66-8-0	71-0-0
మినుములు	54-0-0	58-0-0
శనగలు	--	45-11-0
ఉలవలు	33-0-0	38-4-0
బెల్లము	36-0-0	44-0-
మిరప	130-0-0	140-0-
పెంతపండు	48-0-0	50-0-
ఉల్లిగడ్డ	18-0-0	17-0-
గోధుమలు	62-0-0	65-0-0
కుసుమలు	45-0-0	47-12-0
నువ్వులు	100-0-0	115-0-
ఇలాచిపలుకు రూ॥	57-0-0	62-0-0
ఇలాచిపలుకు పెం॥	86-0-0	87-0-0
ఆముదాలు	60-10-0	61-7-0
పత్తిగింజలు రూ॥	33-8-0	--
నూనె 12 పేర్లు	15-8-0	
కందిపప్పు రూ॥	68-0-0	72-0-0
కందిపప్పు చిం॥	80-0-0	85-0-0
మినప పప్పు	73-0-0	76-0-0
పెసర పప్పు	80-0-0	90-0-0
శనగ పప్పు	58-0-0	58-0-0
నిరశనగ పప్పు	65-0-0	75-0-0
లంక పప్పు	54-0-0	55-0-0

తెబ్బడ భూమయ్య, నారాయణ
వెండి బంగారం నగల వర్తకులు,
సిద్దిఅంబర్ బజారు హైదరాబాద్-వ
ఫోన్ నెం॥ 5230

14-6-1958

తేజాపు పరిశారం	107-50
కిసాన్ మార్కు బిళ్లలు	108-00
వెండి తూ॥ 100 కి॥	182-00
వెండి తూ॥ 1 కి॥	1-87
నగరపట్టు	79-50

నిజమైన ఆదరణను మీరు పొందాలంటే

అల్ఫా హోటల్

లో బసచేయండి లేక సందర్శించండి.

పుష్టికరమైన ఆహారానికి, ఆధునిక సౌకర్యాలను కలిగి,

ధారాళంగా గాలివచ్చే విశాలమైన గదులను పెట్టింది పేరు

రైల్వే స్టేషన్ ఎదురుగా, సికింద్రాబాద్

విజయవంతమైన 6వ సంయుక్త వారం!

ప్రసాద్ ఆర్ట్ ప్రొడక్షన్స్ వారి

వీరప్రతాప్

శివాజీ గణేశన్, పద్మిని, కన్నాంబ, నంబియార్, బాలాజీ, పాలెన్

దీపక్ హైదరాబాద్ ప్యారడైజ్ సికింద్రాబాద్

ఆటల సమయాలు: 2-30, 6-00, 9-30

రాజరాజేశ్వరి-సికింద్రాబాద్

(Trupix) - నవయుగ రిలీజ్ -

నేడే చూడండి! నేడే చూడండి!!

అత్యద్భుతమైన పౌరాణిక చిత్రమని ప్రేక్షకుల మన్ననలను అందుకుంటున్నది

శ్రీకృష్ణమాయ

తారాగణం:

నాగేశ్వరరావు, జమున, రఘురామయ్య, సూర్యకళ, కుటుంబరావు, మాలతి, సూర్యకాంతి

దర్శకుడు: సి. ఎస్. రావు

కిమల్ హైదరాబాద్ అజంతా సికిందరాబాద్ రామా వరంగల్

ఆటల సమయాలు: 2-45, 6-00, 9-30

(Trupix) - చమియా రిలీజ్ -

జపానుకు భారత దేశం నుంచి కాఫీ దిగుమతి

టోకియో, జూన్ 13

ద్వితీయ ప్రపంచ సంగ్రామం తర్వాత జపాను భారతదేశం నుంచి గణనీయంగా దిగుమతి చేసుకొన్న కాఫీ ఇటీవల యిక్కడి ప్రభుత్వ ప్రతినిధులు, ప్రతికల ప్రతినిధులు, కాఫీ వ్యాపారులు, వాడకం దార్ల ప్రతినిధులు రుచిచూచారు. భారతదేశం నుంచి కాఫీ దిగుమతి చేసి, వాడకం దార్లకు విక్రయించే ఒక జపాన్ సంస్థ పైవారిని ఆహ్వానించి కాఫీ రుచి చూపింది. ఇప్పటివరకూ జపానుకు అన్ని దేశాల నుంచి దిగుమతి అయిన కాఫీకంటే భారతీయ కాఫీ ఎక్కువ రుచిగా వున్నదట. భారత రాయబారి శ్రీ సి. యస్. ఝా యీ సందర్భంలో పంపిన సందేశంలో భారత దేశంలో అతి నాణ్యమైన కాఫీ తయారీ అవుతున్నదనీ, జపానులోని వ్యాపారులు, భారతీయ కాఫీ పట్ల ఆసక్తిని చూపుతున్నందున ఉభయ దేశాల స్నేహ సంబంధాలు మరింత పెంపొందగలవని పేర్కొన్నారు.

కస్టమ్స్, ఎక్సైజు సుంకాలు

1958 ఫిబ్రవరి నెల వివరాలు

కలకత్తా, జూన్ 13

1958 ఫిబ్రవరి నెలలో భారత దేశానికి భూ మార్గాన, వాయు మార్గాన, సముద్ర మార్గాన కస్టమ్స్ సుంకాల ద్వారా 18 కోట్ల 81 లక్షల రూపాయల ఆదాయం వచ్చిందని వాణిజ్య సమాచార గణాంకశాఖ నేడు ప్రకటించింది. నిరుడు అదే నెలలో యీ సుంకాల ద్వారా 14 కోట్ల 49 లక్షల రూపాయల ఆదాయం వచ్చింది.

కేంద్ర ఎక్సైజు సుంకాల వల్ల సమీక్షా కాలంలో భారత దేశానికి 26 కోట్ల 11 లక్షల రూపాయల రాబడి వచ్చింది. నిరుడు అదే నెలలో ఈ సుంకాల ద్వారా వచ్చిన ఆదాయం 15 కోట్ల 64 లక్షల రూపాయలు.

గుంటూరు, జూన్ 14

మంగళగిరిలో నెలకొల్పబడనున్న క్షయ చికిత్సాలయానికి (160పడకలు) సెప్టెంబర్ నెలలో ప్రధాని నెహ్రూ ప్రారంభోత్సవం జరుపుతారు.

మలేరియా వ్యాధి నిర్మూలన కార్యక్రమం

జూన్ 23 నుంచి ప్రచార సప్తాహం

న్యూఢిల్లీ, జూన్ 14

మలేరియా వ్యాధి నిర్మూలన కార్యక్రమ ప్రచార సప్తాహం యీ నెల 23వ తేదీ నుంచి 30వ తేదీ వరకూ దేశవ్యాప్తంగా జరుగుతుంది. మలేరియా నిర్మూలన కార్యక్రమాలకు ప్రజా సహకారాన్ని సాధించడమే ఈ ప్రచార సప్తాహం లక్ష్యం.

మలేరియా వ్యాధి నిర్మూలన కార్యక్రమం ఆరు సంవత్సరాలలో రెండు దశలుగా అమలు జరుగుతుంది. ప్రణాళిక రెండవ, మూడవ సంవత్సరాలలో యీ కార్యక్రమం నిర్వహణకు 64 లక్షల రూపాయలు ఖర్చు కాగలవని అంచనా వేశారు. ఇందువల్ల, 1931 వ సంవత్సరం నాటికి భారతదేశ జనాభాకంతకూ రక్షణ కలుగగలదని అశించబడుతోంది.

మొదట్లో మలేరియా నివారణ జాతీయ కార్యక్రమం 1953 ఏప్రిల్ మాసంలో ప్రారంభించబడింది. ఇప్పుడు దేశంలో మిలేరియా వ్యాధి వల్లమరణాల సంఖ్య గత అయిదేళ్ల క్రితం నాటి సంఖ్యలో సగం కూడా లేదు.

సైప్రస్ వివాదంలో నాటో జోక్యం

గ్రీస్ వ్యతిరేకత

ఏథెన్స్, జూన్ 13

సైప్రస్ వివాదంలో నాటో తలదూర్చుటానికి గ్రీస్ సమ్మతించదని గ్రీస్ విదేశాంగ మంత్రి శ్రీ అకాంజిలిస్ అవ్రోఫ్ వేడిక్కడ అన్నారు సమస్యను ఐక్యరాజ్యసమితికి తీసుకొని వెళ్లే విషయమై ఆలోచనలు సాగుతున్నవని గూడా ఆయన అన్నారు

ఇంగ్లండ్‌లో విమాన ప్రమాదాలు

లండన్, జూన్ 13

ఇంగ్లండు ఆగ్నేయ భాగంలో ఉన్న హంటింగ్‌డన్ సైనికస్థావరంమీదుగా నిన్న రాత్రి మూడు మిలటరీ విమానాలు కూలిపోగా విమానసిబ్బందిలో ఐదుగురు మరణించారు.

రాయల్ ఎయిర్ ఫోర్సు జెట్ విమానం, పాన్ అమెరికాన్ స్టెయిన్ విమానం, ఆకాశంలో ఒకదానితో ఒకటి ఢీకొని నేలకూలగా ముగ్గురు మరణించారు.

ఈ ప్రమాదం జరిగిన కొలది క్షణాల్లోనే మరొక అమెరికా ఎయిర్ ఫోర్సు విమానం ప్రమాదానికి లోనై నేల కూలినది.

అపహృత వ్యక్తుల సముద్ధరణ

న్యూఢిల్లీ, జూన్ 13

అపహృత వ్యక్తులలో ఎవరైనా పాకిస్తాన్ లోని తమ బంధువులతో కలిసి వుండదలిస్తే, వారికి అట్టి సౌకర్యాలు ముందు కూడ వుంటాయని అపహృత వ్యక్తుల సలహా సంఘం సమావేశంలో నిర్ణయించబడింది. విదేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక పత్రికా ప్రకటన చేసింది. ఈ సలహా సంఘం అపహృత వ్యక్తుల సముద్ధరణ కృషిలో విదేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు సహాయ పడడానికి నెలకొల్పబడింది. అపహృత వ్యక్తుల సముద్ధరణకు దరఖాస్తులు భారత ప్రభుత్వ విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ అండర్ సెక్రటరికి పంపాలని యీ ప్రకటనలో పేర్కొనబడింది.

భారత వార్తా చిత్రంలో సర్వోదయ మహాసభ దృశ్యాలు

బొంబాయి, జూన్ 14

పండరిపురంలో జరిగిన సర్వోదయ మహాసభ దృశ్యాలూ, భూదాన యజ్ఞపు విశిష్టతను గురించి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ప్రసంగిస్తున్నప్పటి దృశ్యం యీనెల 18 వ తేదీన దేశవ్యాప్తంగా విడుదల చేయబడి భారత వార్తాచిత్రంలో చేర్చబడ్డాయి.

భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ బొంబాయిలో డఫెరిన్ నౌకను సందర్శించడం, జమ్మూలో కలప కోత కార్యక్రమాలు టోకియో భారత పాకిస్తాన్ జట్టుల మధ్య జరిగిన హాకీ పోటీ వీటికి సంబంధించిన దృశ్యాలు కూడా ఈ వార్తా చిత్రంలో ఉన్నాయి.

Printed and Published by Srimati Seeta Yudhvir at Vir Milap Press, Mukarramjahi Road, Hyderabad. Editor: K.S. Subrahmanyam

రాష్ట్రంలో అగ్నిప్రమాదాలు

తెనాలిలో ఇద్దరి మరణం

హైదరాబాద్, జూన్ 14

గుంటూరు జిల్లా తెనాలి పట్టణంలో నిన్న జరిగిన ఘోరమైన అగ్నిప్రమాదంలో ఇద్దరు వృద్ధురాళ్ళు మరణించారు మూడు కలప అడితీలు 200 పెంకుటిండ్లు అగ్ని ప్రమాదానికి గురి అయినవి.

ఈ ప్రాంతంలో పర్యటిస్తున్న ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి బాధితులకు సహాయ పడవలసిందిగా ఉద్యోగులకు ఉత్తరువు లిచ్చారు.

అనురాల కొట్టపాలెంలో ఒకని మరణం

విసుకొండ తాలూకా అన్దురాల కొట్టపాలెం గ్రామంలో అగ్ని ప్రమాదం సంభవించి ఒకరు మరణించటం 39 నివాస గృహాలు దగ్ధం కావడం జరిగింది 16 గొడ్ల పాకలు కూడా అగ్ని హోత్రునికి ఆహుతైనవి.

ఒంగోల్‌లో 140 గుడిసెలు దగ్ధం

ఒంగోల్‌లో అగ్ని ప్రమాదం జరిగి 140 గుడిసెలు, 50 వాములు దగ్ధమైనవి లక్ష రూపాయలకు పైగా నష్టం సంభవించినది

వడదెబ్బతగిలి విజయవాడలో 12 మంది మృతి

విజయవాడ, జూన్ 14

విజయవాడలో గత వారంరోజులలోను వడదెబ్బవల్ల 12 మంది మరణించారు

విజయవాడలోను, ఆంధ్రలోని తరితర మధ్య, కోస్తా ప్రాంతాలలోను గత వారంరోజులుగా ఎండలు మరీ మరీ మండిపోతున్నవి. వడదెబ్బ తగిలి విజయవాడలోని ప్రభుత్వ హాస్పటల్స్‌లో 10 మందివరకు చేర్చబడ్డారు, వారిలో నలుగురు మరణించారు, ప్రైవేట్ హాస్పటల్స్‌లో చేర్చబడినవారిలో మరో 8 మంది మరణించారు.

ఏలూరు రైల్వే హాస్పటల్‌లో రోజుకు 15 మంది చొప్పున వడదెబ్బ తగిలినవారికి చికిత్స ఇవ్వబడుతుంది.

600 గుడిసెలు దగ్ధం

గుంటూరు సమీపంలో

గుంటూరు, జూన్ 14

గుంటూరుకు సమీపంగా నిన్నరాత్రి 10 చోట్ల అగ్ని ప్రమాదాలు సంభవించి దాదాపు 600గుడిసెలుకాలిపోయాయి ప్రాణాపాయం మట్టుకు ఎవరికీ సంభవించలేదు

గుంటూరులో మరో ఆరుగురు మృతి

గుంటూరు, జూన్ 14

గుంటూరులో గత ఐదు రోజులలోను వడదెబ్బవల్ల మరో ఆరుగురు చనిపోయారు. లోగడ చనిపోయిన వారితో కలిపి మొత్తం మరణాల సంఖ్య 18.

ఏలూరులో 20 వేల నష్టం

ఏలూరు, జూన్ 14

గత మంగళవారం ఇక్కడ, హరిజనులు నివసించే 50 ఇండ్లు తగులబడిపోయిన ఫలితంగా 72 కుటుంబాలు నిరాశ్రయులైనారు

20 వేల రూపాయలు ఖరీదు చేసే ధాన్యం కూడా తగులబడి పోయినది ఈ సంఘటన జరగటానికి ఒక రోజు ముందు అగ్ని ప్రమాదం సంభవించి ఆరు పూరిండ్లు, 5 పెంకుటిండ్లు, తగులబడి పోయినవి. కుమ్మరుల పేటలో ఈ ప్రమాదం జరిగినది 21 వేల రూపాయల వరకు ఆస్తి నష్టమైనది

బందరులో 13 పూరిండ్లు నేల మట్టం

బందరు, జూన్ 14

ఎడెగల్లిలో రెండు చోట్ల అగ్ని ప్రమాదాలు జరిగి 13 పూరిండ్లు వరకు రామపీతి అయినవి సుమారు 45 రూపాయల వరకు నష్టం సంభవించినదని అంచనా వేయబడినది.

భద్రాచలంలో వడదెబ్బ మరణాలు

మృతుల సంఖ్య 59

హైదరాబాద్, జూన్ 14

భద్రాచలానికి ఇరువైపులా ఉన్న ఆళ్వపురం తదితర గ్రామాలలో వడదెబ్బవల్ల కోయలు, హరిజనులు 47 వరకు చనిపోయారు. భద్రాచలం ప్రాంతంలో వడదెబ్బవల్ల చనిపోయిన వారి సంఖ్య నిన్నటితో 59 వరకు పెరిగి, నిన్నటి ఉష్ణోగ్రత 118 డిగ్రీలు.

స్వతంత్రులుగా కాంగ్రెస్ వాదుల పోటీ

(1వ పేజీ తరువాయి)

స్వతంత్రంగా పోటీచేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులను, తదితర కాంగ్రెస్ వాదులను కలుసుకొని, వారితో చర్చించదలచగలనని శ్రీ నారాయణ్ తెలియజేశారు

తన విజ్ఞప్తులను పెడచెవిని పెట్టి అధికార అభ్యర్థులకు వ్యతిరేకంగా పోటీ చేయటాని కేరదు కాంగ్రెస్ అభ్యర్థులు సిద్ధపడినట్లయితే వారికి ఓటు దేయక పోవటం ద్వారా కాంగ్రెస్ పట్ల తమకుగల భక్తి విశ్వాసాలను ప్రకటించ వలసిందిగా ఓటర్లకు విజ్ఞప్తి చేస్తానని శ్రీ నారాయణ్ అన్నారు ఈనెల 20వ తేదీనాటికి తన పర్యటనను ముగిస్తానని, ఆ తర్వాత అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి సంగతిసంద ర్భాలను వివరిస్తూ ఒక నివేదికను సమర్పిస్తానని శ్రీ నారాయణ్ తెలియజేశారు.

ఎగువ సభలో స్థానిక సంస్థల నియోజక వర్గాలకు కేటాయించిన 31 స్థానాలలో 27 స్థానాలకు కాంగ్రెస అధికార అభ్యర్థులను నిలబెట్టింది. పోలింగ్ 22 వ తేదీన జరుగుతుంది

అసెంబ్లీ నియోజక వర్గం నుంచి జరిగే ఎన్నికలలో తనకు ప్రమేయం లేదని శ్రీ నారాయణ్ స్పష్టం చేశారు.

ప్లాస్టిక్ వస్తువుల ఉత్పత్తి పెరుగుదల

(3వ పేజీ తరువాయి)

శించిందని మంత్రి అన్నారు

ప్లాస్టిక్ వస్తువును ఉత్పత్తి చేసే పరిశ్రమకు సాష్టవంకలిగించే ఉద్దేశ్యంతో ఈ పరిశ్రమకు కావలసిన రసాయనిక ద్రవ్యాల ఉత్పత్తి విషయమై ప్రభుత్వం ఇదివరకే శ్రద్ధవహించిందనీ, ఈ సంవత్సరం ఆఖరులోపుగా ఈ రసాయనిక ద్రవ్యాలలో ఒకటి 2 వేల టన్నుల వరకు సింధీనుండి లభ్యమవుతుందని అన్నారు ఇతర రసాయనిక ద్రవ్యాల ఉత్పత్తికి గూడా చర్యలు తీసుకొనబడుతున్నవని మంత్రి తెలిపారు.

వాతావరణం

హైదరాబాద్, జూన్ 14

వాతావరణం రాష్ట్రమంతటా పొడిగా ఉన్నది దిన ఉష్ణోగతలు మామూలు కన్నా హెచ్చుగా ఉన్నాయి గన్నవరం, నిడదవోలులో అత్యధిక ఉష్ణోగ్రత 46 డిగ్రీలు సెంటిగ్రేడ్ రికార్డు చేయబడినది.

రేపు సాయంత్రం వరకు వాతావరణ సూచన:

రాష్ట్రంలో అక్కడక్కడ ఉరుములు మెరుపులతో జల్లులు పడవచ్చు అంటనగరాలలో వడగాడ్పులు వీస్తాయి.

వ్యవసాయ దారులకు సూచన: ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లాలలోనూ రాత్రి చోట్ల ఉరుములు మెరుపులతో జల్లులు పడవచ్చును.

గత 24 గంటలలో ఉష్ణోగ్రత వివరాలు

గరిష్ఠ ఉష్ణోగత 104 డిగ్రీలు
కనిష్ఠ ఉష్ణోగత 80 డిగ్రీలు
నేటి ఉదయం 8-30 గంటలకు ఉష్ణోగత 88 డిగ్రీలు.

నిర్వాసులకు ఉపాధి కల్పన

న్యూఢిల్లీ, జూన్ 13

1953 ఏప్రిల్ నెలలో ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి కార్యాలయాలలో పేర్లు నమోదుచేసుకున్న 4207 మంది నిర్వాసులలో 523 గురికి ఉద్యోగాలు దొరికాయి మార్చి నెలలో 8914 మంది నిర్వాసులు తమ పేర్లను ఆ కార్యాలయాలలో నమోదుచేసుకోగా 565 గురికి ఉపాధి చూపబడింది

1953 ఏప్రిల్ నెలలో ఉద్యోగాలు పొందినవారిలో 292 గురు నిర్వాసులు తూర్పు పాకిస్తాను నుంచీ, 231 మంది నిర్వాసులు పశ్చిమ పాకిస్తాను నుంచీ వచ్చినవారు

మాలెంకోవ్, బుల్గానిన్ ప్రభృతులపై వదంతులు

కృశ్చేవ్ ఖండన

మాస్కో, జూన్ 12

జార్జి మాలెంకోవ్, నికోలాయ్ బుల్గానిన్, మైఖేల్ సుస్లోవ్ ప్రభృతులనుగురించి ఇటీవల బయలుదేరిన వదంతులను సోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ నేడిక్కడ ఖండించారు. ఎలిజబెత్ రాణి జన్మదినోత్సవ సందర్భంగా బ్రిటిష్ రాయబార కార్యాలయం ఏర్పాటుచేసిన విందులో ప్రసంగిస్తూ శ్రీ కృశ్చేవ్ మాజీప్రధాని మాలెంకోవ్‌ను గురించి ఇలా అన్నారు:

"శ్రీ మాలెంకోవ్ పనిచేస్తున్నవిద్యుదుత్పత్తి కేంద్రానికి టిక్కెట్టు కొనుక్కొని వెళ్ళి ఆయనను చూచి రావచ్చును."

ప్రస్తుతం సోవియట్ స్టేట్ బ్యాంకు అధ్యక్షుడుగాఉన్న శ్రీ బుల్గానిన్‌ను గురించి ఆయన ఇలాఅన్నారు:

"ఆయన ఆస్వస్థతగాఉన్నారు ఇటీవలే విజయవంతంగా ఒక ఆపరేషన్ కూడా జరిగింది. హాస్పటల్‌కువెళ్ళి ఆయనను ఎవరైనా చూడవచ్చు."

శ్రీ సుస్లోవ్‌నుగురించి ఆయన ఇలా అన్నారు.

"శ్రీ సుస్లోవ్ నల్లసముద్రంలో సుఖంగా ఈతకొట్టుతున్నారు ఎవరైనా వెళ్ళిఆయనతోపాటు ఈతకొట్టవచ్చు"

--రాయిటర్

జనరల్ డిగాల్‌కు కృశ్చేవ్ నుంచి ఒక లేఖ

పారిస్, జూన్ 14

ఫ్రాన్స్‌లోని సోవియట్ రాయబారి సెర్జెవినోగడోల్ ఈ రోజున జనరల్ డిగాల్‌ను ఆయన కార్యాలయంలో కలుసుకున్నారు. సోవియట్ ప్రధాని కృశ్చేవ్ పంపిన ఒక లేఖను డిగాల్‌కు ఆయన అందజేసినట్టు భావించబడుతున్నది.

సెంట్రల్ రైల్వే

టెండరు ప్రకటన

"వాజీపేటలో, ఆపరేటింగుశాఖ యొక్క 111 వ తరంగతి ఉద్యోగుల కొరకు 20 యూనిట్లు పైపు 1 క్వార్టరు 4 యూనిట్లు పైపు 11 క్వార్టర్లకు వ్రాయబడిన" కై, నిర్ణీత ఫారములపై టెండర్లు 26-6-1958 తేదీన మధ్యాహ్నం 1-00 గంట వరకు తీసుకొనబడును.

పనియొక్క కాంట్రాక్టు భాగపు ఉజ్జాయింపు విలువ రు. 58, 938/- కావలసిన బయానామొత్తం రు. 3,000/-

ఇతర వివరాలు, 2 రూపాయిలు ఖరీదుచేసే టెండరు ఫారములు సికింద్రాబాదులోని సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్ శాఖ) వారి నుంచి 24-6-58 న మధ్యాహ్నం 1-00 గంటలోపున పొందవచ్చును.

మంత్రుల పర్యటనలు

హైదరాబాద్, జూన్ 14

ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీ అనగాని భగవంతరావుగారు ఈనెల 17 వ తేదీన సాయంత్రం 5-30 గంటలకు కారులో గుంటూరు బయలుదేరతారు. వారు పెదపల్లి, దోణాచలం, కరూరు, నందికొట్కూరు, శ్రీశైలం, ఆత్మకూరు, బండిఆత్మకూరు, నంద్యాల, మహానంది, ఆళ్ళగడ్డ అహోబిళంలలో పర్యటించి తిరిగి ఈనెల 21 తేదీఉదయం 7-15 గంటలకు హైదరాబాదుకువస్తారు.

నీటి పారుదల విద్యుచ్ఛక్తి శాఖా మాత్యులు శ్రీ వి. స్వామిగౌడ్ రావుగారు ఈ నెల 15వ తేదీన ఉదయం 6 గంటలకు కారులో బయలుదేరి వరంగల్లు వెళ్ళి అదే రోజు సాయంత్రం 3-30 గంటలకు హైదరాబాదు తిరిగి వస్తారు.

మంత్రిగారు తిరిగి జూన్ 18వ తేదీన సాయంత్రం 6 గంటలకు కారులో బయలుదేరి నిర్మల్ వెడతారు. వారు ధోను, బాసా, భైన్‌సా, అంబాపూరులలో పర్యటించి అదేరోజు రాత్రి 12 గంటలకు హైదరాబాదు చేరతారు.

గమనిక

18-6-1958 "ఆంధ్రజనత" ఇయర్ పేజీలో ప్రకటించిన చందా రేట్లలో పొరపాట్లు దొర్లినవి. సరియైన చందా వివరాలు కింద ఇవ్వబడినవి. పాఠకులు వీటిని గమనింప ప్రార్థితులు

సంవత్సర చందా : రు. 27-00
6 మాసములకు : రు. 14-00
3 మాసములకు : రు. 7-00

మేనేజర్, "ఆంధ్ర జనత"

గురువారం జూన్ 19న బ్రహ్మాండమైన విడుదల!

పద్మిని పిక్చర్స్ వారి

బడి పంతులు

(తెలుగు)

— ఒకేసారి విడుదల —

ప్రభాత్ హైదరాబాద్ (ఫోన్ నెం: 4548)

అలంకార్ సికింద్రాబాద్ (ఫోన్ నెం: 40309)

ప్రతి రోజు 3 ఆటలు: 2-30, 6-00 9-30

(Bahar) చిత్ర డిస్ట్రిబ్యూటర్స్ విడుదల!

విజయవంతమైన 4వ సంయుక్త వారం!

మీరు ఎక్కడైనా వినండి...ఈ చిత్రపు ప్రశంసలే వినవస్తున్నాయి...

అశోక్ పిక్చర్స్ వారి

రాగిణి

అశోక్‌కుమార్, శోభకుమార్, పద్మిని, జమీన్

రచయిత, దర్శకుడు: రాఖన్ సంగీతం: ఓ. పి. నయ్యర్

జమురుద్ మహల్ హైదరాబాద్ మినర్వా సికింద్రాబాద్

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

(Trupix) — ప్రసాద్ పిక్చర్స్ రిలీజ్ —

జయప్రదమైన 8 వ సంయుక్త వారం

కాశీనాథ్ ప్రొడక్షన్స్ వారి

శ్రీ రామాంజనేయ యుద్ధం

తారాగణం:

శ్రీరంజని, సంధ్య, అమర్‌నాథ్, హేమలత, రాజనాల, సూర్యకాంతం, రఘురామయ్య, కస్తూరి శివరావు, జి. వి. చంద్రశేఖర్

నాగర్ హైదరాబాద్ అలంకార్ సికింద్రాబాద్ లక్ష్మి వరంగల్

ఆటల సమయాలు: 3-30, 6-15, 9-30

(Trupix) — మహేశ్వరి పిక్చర్స్ రిలీజ్ —

శుక్రవారం, జూన్ 20వ తేదీన బ్రహ్మాండమైన విడుదల!

దాగ్, పతిత, సీరు చిత్రాల నిర్మాతనుంచి మరొక కానుక!

అమియా చక్రవర్తి సమర్పించు

కర్ఫ్యూ

తారాగణం: వైజయంతీమాల, బలరాజ్ సాహ్ని, కమలా లక్ష్మణ్, జవహర్ కౌల్, షీలా కాశ్మీరీ, ఆగా

దర్శకులు: అమియా చక్రవర్తి, నితిన్ బోసు సంగీతం: శంకర్ జైకిషన్

ప్యాలెస్ హైదరాబాద్ ??? సికింద్రాబాద్

— రూపమ్ పిక్చర్స్ రిలీజ్ —

(Trupix)